ANDHRA JYOTI, Vijayawada. Regd. No. H 548

ఉదయం 122276

Telephone: 4343

# ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

### పొడవైన బ్యాలెట్ పేపర్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17— మధ్యప్రదేశ్‌లోని ఒక అసెంబ్లీ నియోజకవర్గంలో 115 అంగుళాల పొడవుగల బ్యాలెట్ పేపర్ వినియోగిస్తున్నారు. అక్కడ మొత్తం 19 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నందువల్ల ఇంత పెద్ద బ్యాలెట్ పేపర్ ముద్రించవలసి వచ్చినది.

సంపుటి 7 :: సంచిక 227 | విజయవాడ, ఫిబ్రవరి 18, 1967 శనివారం | 6 పేజీలు :: 12 పైసలు

# దేశంలో పలుగు రాష్ట్రాలలో ప్రశాంతంగా పోలింగ్

## అస్సాంలో మందకొడిగా, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, బీహార్‌లలో ముమ్మరంగా జరుగుతున్నట్టు వార్త

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17—

ప్రస్తుతం జరుగుతున్న జనరల్ ఎన్నికలలో అస్సాంలో మొదటి ఘట్టం పోలింగ్ నేడు ప్రారంభంకాగా, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాలలో రెండవదఫా పోలింగ్ జరుగుతున్నది.

ఈ రాష్ట్రాలలో పోలింగ్ ప్రశాంతంగా జరుగుతున్నట్టు ఆయా ప్రాంతాలనుంచి వచ్చిన వార్తలవల్ల తెలుస్తున్నది.

ఇవాళ పోలింగ్ 238 అసెంబ్లీ 23లోక సభ నియోజక వర్గాలలో పూర్తిగాను 108 లోకసభా నియోజక వర్గాలలో పాక్షికంగాను జరుగుతున్నది.

### షిల్లాంగ్‌లో మందకొడిగా పోలింగ్

షిల్లాంగ్‌నుంచివచ్చిన తొలి వార్తలను బట్టి పోలింగ్ మందకొడిగా జరుగుతున్నది. నగరంలో ఏ పోలింగ్ కేంద్రం వద్ద "క్యూ"లు కానరాలేదు.

ఇద్దరు కేంద్ర మంత్రులు— శ్రీ ఫక్రుద్దీన్ ఆలీ అహమ్మద్, శ్రీ బి. పి. భగవతీ- పోటీచేస్తున్న నియోజకవర్గాలలోను అస్సాం ముఖ్యమంత్రి శ్రీ శ్రీ బారిహో, బదిశర శాస్త్రి మంత్రులు పోటీ చేస్తున్న నియోజకవర్గాలకుకూడా నేడే పోలింగు జరుగుతున్నది.

మధ్యప్రదేశ్‌లో పోలింగు ముమ్మరంగా వున్నట్టు భోపాల్‌కు వార్తలు వచ్చాయి.

కొన్ని ప్రాంతాలలో పోలింగ్ ప్రారంభం కావడానికి కొన్ని గంటల ముందుగానే ఓటర్లు బారులు తీర్చి నిలబడ్డారు.

మధ్యప్రదేశ్‌లో నేడు జరుగుతున్న పోటీలలోముఖ్యమైనది రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ డి. పి. మిశ్రా, జనసంఘం సభ్యుడు శ్రీ బాలకృష్ణ ఎం.పి.ల మధ్య పోటీ. వీరు జబల్‌పూర్ జిల్లా కాటంగి నియోజక వర్గం నుంచి అసెంబ్లీకి పోటీ చేస్తున్నారు.

రాజమాత విజయరాజె స్సిందియా పోటీ చేస్తున్న గుణా పార్లమెంటరీ నియోజక వర్గంలో పోటీ కూడా ప్రధానమైనది.

### అలహాబాద్‌లో చతుర్ముఖ పోలింగ్

ఉత్తరప్రదేశ్‌లో రెండవఘట్టం పోలింగ్ నేడు ప్రారంభమైనది. అలహాబాద్ నగరంలోను, శివారులోను పోలింగ్ ప్రారంభం కావడానికి ముందుగానే ఓటర్లు బారులుతీర్చి నిలబడినారు.

ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాలలో పలువురు జాతీయ నాయకుల నియోజకవర్గంలో ఎన్నికలు జరుగుతున్నవి.

### ప్రధాని నియోజకవర్గంలో రెండవ ఘట్టం పోలింగ్

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి పోటీ చేస్తున్న రాయిబరేలీ లోకసభ నియోజక

(మిగతా 4 వ పేజీలో)

### లోకంతీరు

"అయ్యా! పొరపాటైపోయింది. ఇక ఎప్పుడూ ఎన్నికలకి నిలబడనండి నా డిపాజిట్ నాకు దక్కేందుకైనా తమరు ఓటిప్పించాలి బీదవాణ్ణి..."

### చంద్రమండలం చిత్రాలు

#### అమెరికా లూనార్ ఆర్బిటర్‌చే కొన్నింటి సేకరణ

వసదేనా, ఫిబ్రవరి 17—అమెరికా ప్రయోగించిన లూనార్ ఆర్బిటర్-3 రోదసీనౌక నిన్న చంద్రమండలం ఫొటోలుతీసి భూమి మీదకు పంపించింది. అవి చాల స్పష్టంగా వున్నవని ఇక్కడ జెట్ ప్రొపల్షన్ లేబరేటరీ ప్రతినిధి చెప్పారు.

చంద్రమండలంమీద మానవుడు దిగడానికి అనువైన ప్రదేశాలలో మరి కొన్నింటి చిత్రాలను ఉపగ్రహం రేడియో సంకేతాల ద్వారా భూమిమీదకు పంపగలదని అశిస్తున్నట్టు ఆయన తెలిపారు.

### రాష్ట్రపతి పదవికి పోటీ

#### రోహ్‌టక్ న్యాయవాది సంకల్పం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17—పార్లమెంటులోనో, శాసనసభలోనో స్థానం సంపాదించాలని ఎన్నికలలో అభ్యర్థులు ఒకరితో మరొకరు పోటీ పడుతుండగా తాను రాష్ట్రపతి పదవిని అలంకరించాలని ఒక వ్యక్తి కలలుకంటున్నాడు.

ఆయన రోహ్‌టక్‌కు చెందిన చౌధురి హరిరామ్ అనే మాజీ న్యాయవాది.

లోగడ మూడు సార్లు ఆయన రాష్ట్రపతి పదవికి పోటీ చేసి ఓడి పోయాడు.

ఈ సారి తాను తిరిగి పోటీ చేయగలనని ఆయన ప్రకటించాడు.

తాను జీవించి వున్నంతకాలం ఈ పదవికోసం యత్నిస్తానని, ఏదో ఒక రోజున తను రాష్ట్రపతి కావాలన్నది తన ఆశయమని ఆయనఅన్నాడు.

### పావురాలద్వారా పోలింగ్ సిబ్బంది శుభసందేశం

భోపాల్, ఫిబ్రవరి 17— మధ్యప్రదేశ్‌లోని మొరెనా జిల్లాలోని తోరాని ప్రాంతం దోపిడీదొంగలకు ప్రసిద్ధి.

జనరల్ ఎన్నికల సందర్భంలో ఆ ప్రాంతంలోవున్న దిగ్రోలి అను గ్రామంలో పోలింగ్ స్టేషన్ ఏర్పాటైనది. అక్కడికి పంపిన పోలింగ్ ఉద్యోగులు తమ క్షేమసమాచారము జిల్లా అధికారులకు పావురాల ద్వారా తెలియజేశారు.

మొన్న తమ జిల్లా ప్రధాన కార్యాలయం నుంచి బయలుదేరి, దుర్గమమైన గ్రామానికి వెళ్ళిన పోలింగ్ బృందం తమ గమ్యాన్ని చేరుకోగానే తనవెంట తీసుకొని వెళ్ళిన పావురాలను విడిచిపెట్టింది.

తమ క్షేమాన్ని తెల్పుతూ వ్రాసిన కాగితపు ఖుక్కలను వారు పావురాలకు కట్టారు. ఆ పావురాలు పోలింగ్ అధికారుల సందేశాన్ని గైకొని పదినిమిషాలలోనే జిల్లా కార్యాలయానికి చేరుతున్నాయి

### నేడు పోలింగ్ జరిగే నియోజకవర్గాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 17—ఆంధ్రప్రదేశ్‌లో ఈ దిగువ నియోజకవర్గాలలో కూడా రెండు పోలింగ్ జరుగనున్నది.

నెల్లూరుజిల్లా-సూళ్ళూరుపేట (షెడ్యూల్డు తరగతులు) వెంకటగిరి (షెడ్యూల్డు తరగతులు) చిత్తూరుజిల్లా - కాళహస్తి, సత్యవేడు (షెడ్యూల్డు తరగతులు) నగరి, పుత్తూరు, తిరుపతి.

కర్నూలుజిల్లా-ఎర్రగొండపాలెం, హైదరాబాద్‌జిల్లా- తాండూరు, పి కారాబాద్ (షెడ్యూల్డు తరగతులు) చేవెళ్ళ, ఇబ్రహీంపట్నం, మేడ్చల్ (షెడ్యూల్డు తరగతులు)

ఆదిలాబాద్‌జిల్లా: నిర్మల్ బోథ్ (షెడ్యూల్డు తరగతులు), ఆదిలాబాద్ (షెడ్యూల్డు తరగతులు) నిరిపూర్, లక్సెట్టిపేట, చిన్నూరు (షెడ్యూల్డు) వరంగల్లు జిల్లా- చిన్నూరు, నరసంపేట, వర్ధన్నపేట, వరంగల్లు హనుమకొండ (షెడ్యూల్డు తరగతులు) పర్కాల్.

### ధర్మపురి సమీపాన లారీబోల్తా: 11 మంది పోలీసులకు గాయాలు

మద్రాసు ఫిబ్రవరి 17— ఎలెక్షన్ బందోబస్తు డ్యూటీకై వెళుతూ 11 మంది పోలీసులను పర్యవేక్షిస్తూ ఒ సేలానికి తీసికొని వెళుతున్న ఒక లారీ నేటి ఉదయం ధర్మపురి సమీపాన బోల్తాపడగా, దానిలో ప్రయాణం చేస్తున్నవారందరు గాయపడ్డారని. ఒకరికి తీవ్రమైన గాయం తగిలిందని తెలియవచ్చింది.

తీవ్రమైన గాయాలు తగిలిన కానిస్టేబుల్ వారిని స్థానిక ధర్మపురి ఆసుపత్రిలో చేర్చారు.

### జంటనగరాలకు 2 నెలలకు సరిపోను బియ్యం నిల్వలు

#### రాష్ట్రానికి అదనంగా ఫిబ్రవరి నెలకు వెయ్యి టన్నుల గోధుమ లభ్యం

హైదరాబాద్, ఫిబ్రవరి 17—

ఆంధ్రప్రదేశ్ నెలసరి గోధుమ కోటాలో ఫిబ్రవరి నెలకుగాను మరొక వెయ్యి టన్నులు కేంద్ర ప్రభుత్వం హెచ్చించింది.

ఈ సమాచారాన్ని రేషనింగ్ డైరెక్టర్ శ్రీ అల్లాయార్‌ఖాన్ తెలిపారు. ఈ అదనపు కోటా కలిపి ఫిబ్రవరి నెలకు ఆంధ్రప్రదేశ్‌కు లభించేగోధుమ ఆరువేలటన్నులు లభించిన అదనపు కోటా తొమ్మిది వందల టన్నులు హైదరాబాద్ సికిందరాబాద్ నగరాలకు పంచ టన్నులు, విశాఖపట్టణానికి ప్రత్యేకిస్తారు. ఇవికాక ప్రతినెలా జంటనగరాలలో ప్రజలకు సరఫరా చేసే గోధుమ 3వేల రవందల టన్నులుంటుంది.

ప్రస్తుతం జంటనగరాలకు రెండు నెలలకు సరిపోను బియ్యం నిల్వలున్నాయి ఇప్పుడు జంటనగరాలలో ఎగుమతి బియ్యం ధరను కిలో రూపాయి పదిహేడు పైసలకు తగ్గించారు. పూర్వం ఈ ధర కిలో ఒక రూపాయి 48 పైసలుండేది. రెండువందల

(మిగతా 3వ పేజీలో)

### రాష్ట్రంలో సినిమా పరిశ్రమకు ఎక్కువ నష్టం కలిగించిన విద్యుచ్ఛక్తి పనివారి సమ్మె

#### ఒక్కొక్క థియేటర్‌కు రోజుకు రు. 800 నష్టం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 17—

గత 19 రోజులుగా ఆంధ్రప్రాంతంలో కొనసాగుతున్న విద్యుచ్ఛక్తి పనివారి సమ్మెవల్ల సినిమా పరిశ్రమకు విపరీతమైన నష్టం కలిగినట్టునే డిక్కడకు అందిన సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది.

సమ్మె ప్రారంభమైనది మొదలు ఈ ప్రాంతంలో 200 మందికి పైగా గల ఎగ్జిబిటర్లు రోజుకు సగటున 800 రూపాయలు వంతున నికరపు వసూళ్ళను నష్టపోతున్నారు.

విడుదలకు సిద్ధంగావున్న సినిమాలు అనేకం సమ్మె కారణంగా విడుదలవాయిదా పడుతూ వస్తున్నవి.

ఆటసమయాలలో అనిశ్చితపరిస్థితి, విద్యుత్సరఫరాలో తరచుగా ఏర్పడే అంతరాయాల వల్ల ఆదాయంలో ఎంతో తరుగు ఏర్పడింది కనీసం రోజుకు ఒక ఆట అయినా ప్రదర్శింపగలమనే నిశ్చయాన్ని కూడా థియేటర్లు కనబరచ లేకపోతున్నది.

సాధారణంగా, వసూళ్ళు పూర్తి అవగానే రైతులు సినిమాలకు ఎక్కువగా వెళ్ళే కాలమైన, జనవరి రెండవ వక్షం, ఫిబ్రవరి నెల ఎక్కువ ఆదాయం వుంటుంది.

ఈ కాలంలో ఆదాయంలో ఏర్పడిన తడుగుదలవల్ల ఈ సంవత్సరం చలన చిత్ర నిర్మాణంకూడా ఎక్కువగా తగ్గిపోవచ్చు ననే భయాందోళనలు వ్యాపించాయి.

థియేటర్లకు విద్యుత్సరఫరాలో ఆటంకం ఏర్పడకుండా ప్రత్యామ్నాయ మార్గాలను కనుగొనాలని ప్రభుత్వాన్ని కోరడానికి ఒక ప్రతినిధివర్గాన్ని పంపాలని రాష్ట్రంలోని ఎగ్జిబిటర్లు డిస్ట్రిబ్యూటర్లు ప్రస్తుతం యోచిస్తున్నారు.

### విద్రోహ చర్యలలో పనివారి పాత్ర

#### తమవద్ద రూఢియైన సమాచారమున్నట్టు విద్యుచ్ఛక్తి బోర్డు కార్యదర్శి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 17— అనేక మంది పనివారు విధ్వంసక తర్యలలో పాల్గొన్నట్టు తమవద్ద రూఢియైన సమాచారం వున్నట్టు ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు కార్యదర్శి శ్రీ డి. శంకరగురుస్వామి విజ్ఞప్తి చేశారు.

### కారు ప్రమాదంలో 5గురు బాలల మృతి

#### రోడ్డు దాటుతుండగా దుస్సంఘటన

ఆగ్రా, ఫిబ్రవరి 17 — మధురకు పదునాల్గుమైళ్ళ దూరంలోకల ఫొషా హజారీపూర్ గ్రామం సమీపంలో ఆగ్రా ఢిల్లీ రోడ్డుపై ఐదుగురు బాలలను కారు ఢీకొనడం వల్ల వారు దుర్మరణం పాలయినారు. చనిపోయినవారిలో ముగ్గురు సోదరులు కలరు. రోడ్డును ఆ బాలలు దాటుతుండగా ఈ సమాదం జరిగింది.

### మణిపూర్‌లో పోలింగ్ జరుగని రెండు కేంద్రాలు

#### ఈ నెల చివరి వారంలోనిర్వహణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17 నాగ దుండగులు కల్పించిన అవరోధాలవల్ల ఈనెల 15 న నిర్ణీతకార్యక్రమాన్ని అనుసరించి జరుగలేకపోయిన పోలింగ్ బూటర్ మణిపూర్ పార్లమెంటరీ నియోజకవర్గంలోని రెండు కేంద్రాలలో ఈనెల చివరివారంలో జరుగుతుంది. ఈ రెండు కేంద్రాలు, దాన్సుల్‌చాము.

### శ్రీ జె. బి. ముత్యాలరావు ఎన్నికకు విశేషావకాశాలు

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 17— నగర్‌కర్నూలు (రిజర్వుడు) నియోజకవర్గంనుంచి శ్రీ జె. బి. ముత్యాలరావు పెద్ద మెజారిటీతో ఎన్నిక కాగల సూచన లున్నవని ఇక్కడి వీరు అసెంబ్లీ నియోజకవర్గాలలో జరిగిన పోలింగ్ సరళినిబట్టి తెలుస్తున్నది.

ఇక్కడ మొన్న బుధవారంనాడు ఓటింగ్ ముగిసేనాటికి 60 వంతుల పైగా పోల్ అయినవి.

ఒక ప్రకటనలో తెలియజేశారు.

మొత్తంమీద అన్ని రకాల ఓట్లేజి లైన్‌లలో ఇంతవరకు 206 అంతరాయాలు కలిగినట్టు వాటిలో 38 ఇంకా బాగు కావలసి వున్నట్టు అయన తెలియజేశారు.

కొత్తగా ఇటీవల ఏర్పడిన అవరోధాలలో నింహాచలం-పెద్దాపురం, మాచఖండ్ టి. వి. వరమధ్య 132 కె. వి. లైన్‌మిక్కిలి తీవ్రమైనట్టిది.

సకారణము, సహాయకారి అయిన విధానాన్ని అవలంబించాలని తమకు, ప్రజలకు మరింత ఇబ్బందులను కలుగజేయరాదని శ్రీ గురుస్వామి తన ప్రకటనలో పనివారికి విజ్ఞప్తి చేశారు.

పొగాకులు — క్రమమగు పద్ధతిలో పూర్తిగా పదును పరచబడి, సున్నితమైన రుచితో బంగారు రంగుగల శ్రేష్ఠమగు, మేలైన వర్జీనియా పొగాకు ఆకులు.

మిశ్రమము — చక్కటి సువాసన, ఉత్తమమైన రుచి వచ్చుటకు నిపుణులచేత సరియైన పాళ్లలో, సరియైన పొగాకుల మిశ్రమము.

ఘాటుతనము — ఎంతో ఘాటుగా కాకుండా, ఎంతో సున్నితంగా కాకుండా, కాల్చుటకు చాలా మంచితమ సంతృప్తి కొరకు కోరే, సరియైన ఘాటుతనము.

ప్యాకింగ్ — మీ సంతృప్తికొరకై, పూర్తిగా తాజాదనాన్ని, సువాసనను నిలబెట్టుటకు ఆకర్షణీయమగు, ఆధునికమైన ప్యాకింగ్.




భారత దేశమందు ఇట్టి పరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ

గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
బొంబాయి-56.

GT(P)-653 TEL — Greens' Advtg.

నేడే మ్యాటినితో ప్రారంభం
శ్రీ సరస్వతి — విజయవాడ
శ్రీ కృష్ణపిక్చర్ ప్యాలెస్ — గుంటూరు




నాహినీ వారి
రంగులరాట్నం
నిర్మాత-దర్శకుడు: బి.యన్.రెడ్డి



1967 ఫిబ్రవరి 18 శనివారం
శ్రీ పరాభవనామ సంవత్సర
మాఘ శుద్ధ నవమి
నవమి : తె॥ 5-41 రోహిణి : తె॥ 4-47
వర్జ్యం : రా॥ 7-29 నుంచి 9-11 వరకు

* * *

1967 ఫిబ్రవరి 19 ఆదివారం
శ్రీ పరాభవనామ సంవత్సర
మాఘ శుద్ధ దశమి
దశమి : తె॥ 6-7 మృగశిర : తె॥ 4-56
వర్జ్యం : ఉ॥ 9-47 నుంచి 11-27 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసో మా జ్యోతిర్గమయ"

## చైనాకు శృంగభంగం

ఆసియా, ఆఫ్రికా దేశాలలో చైనా ప్రతిష్ఠ ఎంతగా దెబ్బతినిపోయిందో మొన్న నికోసియాలో ఆఫ్రో-ఆసియన్ సమైక్య సాధన సమితి కౌన్సిల్ చేసిన తీర్మానాన్ని బట్టి గ్రహించవచ్చు. ఈ ఏడాదిలో జరగవలసి వున్న సమితి అయిదవ మహాసభను మొదట అనుకున్నట్టు పీకింగ్‌లో కాక, అల్జీర్స్‌లో జరపాలని కౌన్సిల్ నిర్ణయించింది. చైనాకు ఇది మరొక శృంగభంగంగా పరిగణించాలి

ప్రపంచ రాజకీయాలలో ఆఫ్రో-ఆసియన్ సమైక్య సాధన సమితి పెద్దగా నిర్వహిస్తున్న పాత్ర ఏమీ కనబడదు. అయినప్పటికి దీన్ని తన ప్రచారవేదికగా వినియోగించుకోవాలని చైనా మొదటి నుంచి దీనిపై అమిత శ్రద్ధ కనబరచింది. చైనా మాట మొదటినుంచి ఈ సమితిలో నెగ్గుతూ వచ్చింది కూడా. చైనా అంతరంగికంగా తన ఆర్థిక నిర్మాణ కార్యక్రమంలో ఏదో పొడిచివేస్తున్నదని, దాని సైనికబలం పెంపొందుతున్నదని ఆసియా, ఆఫ్రికాలలోని చిన్న చిన్న రాజ్యాలలో దాని పట్ల కలిగిన మోజు ఇందుకు కారణం

అయితే, క్రమంగా ఈ మోజు తీరిపోయినట్టు స్పష్టమైంది. పీకింగ్ దురుద్దేశాలు క్రమంగా బయటపడ్డాయి. వెనుకబడిన ఆఫ్రికన్ దేశాలలో ప్రభుత్వాలపట్ల విద్రోహాన్ని ప్రేరేపించి తనకు పూర్తిగా అనుకూలమైన కమ్యూనిస్టు ప్రభుత్వాలను స్థాపింప చేయడానికి అది ప్రచారంద్వారా, ఇతర రహస్య చర్యల ద్వారా ప్రయత్నించింది. దీనితో చాలా రాజ్యాలకు కనువిప్పు జరిగింది.

ఇప్పుడు చైనా నిజస్వరూపం మరింతగా ప్రపంచానికి వ్యక్తమవుతున్నది. సాంస్కృతిక విప్లవం పేరిట చైనాలో జరిగిన అఘాయిత్యాలు, మావో సే టుంగ్ వర్గానికి, లియు షావ్‌చీ వర్గానికి మధ్య జరుగుతున్న సంఘర్షణలు, వివిధ రాష్ట్రాలలో మావో పట్ల ప్రజలుతున్న వ్యతిరేకత, తిరుగుబాట్లు—వీటి నన్నిటిని చూస్తూ కూడా చైనీస్ కమ్యూనిస్టుల పట్ల ఇంకా సానుభూతి కలిగివుండడం అసాధ్యం.

నికోసియాలో జరిగిన సమావేశం పీకింగ్‌లో కాక అల్జీర్స్‌లో ఈ ఏడాది తమ సమితి మహాసభను జరపాలని నిశ్చయించడానికికూడా ఇదే కారణమని భావించాలి. పీకింగ్ నగరమేమి, మిగతా దేశమేమి అల్లకల్లోలంగా వున్న సమయంలో అక్కడ సమైక్య సమితి మహాసభను జరపడంలో ఔచిత్యంలేదని వివిధ దేశాల ప్రతినిధి వర్గాలు గ్రహించడం వల్లనే ఇలా జరిగింది.

నికోసియా సమావేశాన్ని చైనా, దాన్ని ఇంకా ఆదర్శప్రాయంగా భావిస్తున్న మరి కొన్ని చిల్లర రాజ్యాల ప్రతినిధివర్గాలు బహిష్కరించాయి. ఆఫ్రో-ఆసియన్ సమైక్య సమితి రష్యాకు వినియోగపడుతున్నదని చైనా ఆరోపణ. తనమాట చెల్లడంలేదన్న అక్కసులోనే చైనా ఈ ఆరోపణ చేస్తున్నదని గ్రహించడం కష్టం కాదు. తన మాట నెగ్గితే ఆ సమితి సవ్యమైనది, లేకపోతే అక్రమమైనదన్న చైనా వైఖరిని మిగతా రాజ్యాల ప్రతినిధి వర్గాలు గ్రహించి దానికి తగిన విధంగా బుద్ధి చెప్పాయి ఇప్పుడు చైనా, దాని అనుచర రాజ్యాలు పోటీ సమితిని స్థాపించాలనే ఆలోచన చేసినా చేయవచ్చు. అదే జరిగితే, ఆఫ్రో—ఆసియన్ సమైక్యం పట్ల చైనాకు ఏపాటి చిత్తశుద్ధి వున్నదో మరింత విస్పష్టంగా తేలిపోతుంది.

## సాంకేతిక సహకారం

అన్నిటిలోకి వైజ్ఞానిక రంగంలో జరిగే పరస్పర సహకారం ఉత్తమమైంది. నిర్వివాదమైంది; సహకారం చేసేవారికి, స్వీకరించేవారికి కూడా అది గౌరవప్రదమైంది.

ఇటువంటి సాంకేతిక, వైజ్ఞానిక సహకారానికి సంబంధించినదే ఒక ఒప్పందం ఇటీవల ఇండియా, అమెరికాల మధ్య కుదిరింది. వైజ్ఞానికమైన సహకారపు ఒప్పందాలు ఇదివరలో ఈ రెండు దేశాల మధ్య లేకపోలేదు. కాని, వాటి కంటె ఇది భిన్నమైంది ముఖ్యంగా ఇది ఉభయ దేశాలలోని అగ్రశ్రేణి శాస్త్రవేత్తలకు, సాంకేతిక వేత్తలకు సంబంధించినది. అంతేకాదు; ప్రత్యక్ష, తక్షణ ఫలితాలకు దారి తీసే ప్రత్యేక సమస్యలకే ఈ సహకారం పరిమితమై వుంటుంది.

మనదేశంలో వివిధ వైజ్ఞానిక శాస్త్ర రంగాలలో పరిశోధన జరుగుతున్నమాట నిజమే కాని, ఈ పరిశోధన అనంతంగా సాగుతున్నది దాని ఫలితాలు మనకు ప్రత్యక్షానుభవంలోకి రావడం లేదు, అసలే రావడం లేదని కాదుగాని, మన పరిశ్రమల పురోగతికి తోడ్పడగలిగినంతగా, మన పారిశ్రామిక, వ్యావసాయిక రంగాలను విప్లవాత్మకంగా మార్చివేయగలిగినంతగా, మన నేషనల్ లేబొరేటరీలలో గాని, యూనివర్సిటీలలో గాని జరుగుతున్న పరిశోధనల ఫలితాలు వినియోగపడడంలేదు. ఈ విధంగా ఫలితానికి రాని పరిశోధన వల్ల మనదేశానికి ఉపయోగమేమీ లేదు.

ఈ లోపాన్ని తొలగించడానికి మొన్న ఇండియా, అమెరికాల మధ్య జరిగిన ఒప్పందం సహాయపడగలదని ఆశించవచ్చు. ఈ ఒప్పందాన్ని మనదేశంలో కీలక స్థానాలలో వున్న శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు ప్రయోజనకరంగా వినియోగించుకున్నప్పుడే దానికి సార్థకత.

ఇదే విధంగా రష్యానుంచి కూడా సాంకేతిక సహకారాన్ని పొందే విషయమై చర్చలకు మనదేశంనుంచి ఒక ప్రతినిధివర్గం వెళ్ళింది. ఇది ప్రత్యేకంగా అణుశక్తి రంగానికి సంబంధించినది. భారత అణుశక్తి సంఘం అధ్యక్షుడు డాక్టర్ విక్రం సారాభాయి ఈ ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించారు. ఆయన మాస్కోలో ప్రకటించిన దాన్ని బట్టి, అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకు వినియోగించడంలో సోవియెట్ శాస్త్రజ్ఞులు మనకు తోడ్పడగలరని తెలుస్తున్నది. అది ఎంతైనా ప్రశంసనీయం. అణుశక్తిని శాంతి ప్రయోజనాలకు వినియోగించడానికి మనం కొంత కాలంగా తీవ్ర పరిశోధనలు జరుపుతున్నాము. అయితే, ఈ పరిశోధనలు కూడా విస్తృతోపయోగానికి రాలేదు. సోవియట్ యూనియన్ కొన్ని మంచి ఫలితాలను ఇప్పటికే సాధించి వున్నది. ముఖ్యంగా ప్రత్తి ఉత్పత్తిని పెంచడానికి అణుశక్తిని రష్యన్ శాస్త్రజ్ఞులు వినియోగించారట. వారి సహకారంతో మనం కూడా అవే ఫలితాలను సాధించవచ్చు.

వివిధ దేశాల మధ్య వుండవలసిన పరస్పర సహకారం వస్తువుల సరఫరాతోనే ఆగిపోక, వైజ్ఞానిక, సాంస్కృతిక రంగాలకు కూడా విస్తరించినప్పుడు, అగ్రదేశాల దృష్టి మారణాయుధాల నిర్మాణం నుంచి వర్ధమాన దేశాలకు కావలసిన చేయూత విషయంపట్ల ప్రసరించినప్పుడు ప్రపంచ సౌభాగ్యం పెంపొందగలదనడంలో సందేహంలేదు.

## "అశ్లీల చలనచిత్రాలు"

దొంగలు పడిన ఆరు నెలలకు ఏదో జరిగిందట. మన దేశంలో "వరల్డ్ బై నైట్" అని, "అమెరికా బై నైట్" అని ఎవేవో పేర్లతో చలనచిత్రాలు విడుదల అయిన తర్వాత, వాటిని అందరు చూసి ఆనందించిన తర్వాత వాటిని ఇప్పుడు నిషేధించారు

మన ఫిలిం సెన్సార్లది కొన్ని ప్రత్యేక సదుపాయాలు కలిగిన వర్గం. విదేశీ, స్వదేశీ చలనచిత్రాలలో అశ్లీలమైన, అభ్యంతరకరమైన భాగాలన్నిటిని తాము ముందు చూసేస్తారు. ఆ తర్వాత వాటిని భద్రంగా కత్తిరించి మిగతా చిత్రాన్ని విడుదలకు అనుమతిస్తారు.

కాని, ఈ "నైట్" సినిమా లనబడే వాటి విషయంలో వారు ఎందుకు మినహాయింపు చేశారో? వాటిని వయోజను లందరు ఒకటికి రెండు సార్లు, మూడు సార్లు చూచిన తర్వాత, అవి ఒక్కొక్క పట్టణంలో నెలల తరబడి ఆడి వెళ్ళిన తర్వాత వాటిని ఎందుకు నిషేధించారో? వాటివల్ల ప్రజల నైతిక ప్రమాణాలు పడిపోగలవని మొదట కలగని భీతి ఇప్పుడు హఠాత్తుగా ఎందుకు కలిగిందో?

లేక, ఇదొక కొత్త పద్ధతి కాదుగదా? అశ్లీల చిత్రాలని తాము భావిస్తున్నవాటిని ముందు దేశంమీదికి వదలడం, రెండు మూడేళ్ళ తర్వాత నిషేధించడం. మన సెన్సార్ విధానం మరీ కఠినంగా వుంటున్నదని విమర్శించేవారిని సంతృప్తిపరచినట్టూ వుంటుంది; ప్రజలు మరీ చెడిపోకుండా కాపాడినట్టూ వుంటుంది.

# వేదకాలంలో వోటింగు విధానం

ఇండియాలో మితవాద ప్రభుత్వాలు, అరాజక ప్రభుత్వాలు, ద్వంద్వ ప్రభుత్వాలు, ప్రజాస్వామిక ప్రభుత్వాలు, రకరకాల ప్రభుత్వాలు లోగడ ఏర్పడ్డాయి. మన ప్రాచీన ప్రజాస్వామిక వ్యవస్థలో ఒక విశేషమేమంటే, రాజును ప్రజలే ఎన్నుకునేవారు. రాజు లేకుండా కూడా ప్రజాస్వామిక రాజ్యాన్ని స్థాపించుకునేవారు. ఈ రెండవ రకం రాజ్యాలు మహాభారత కాలంలోను, బుద్ధుని కాలంలోను వుండేవి. ఈ రిపబ్లిక్‌లు క్రీస్తుపూర్వం అయిదువందల సంవత్సరాలకు పూర్వం వుండేవి.

స్వయంభు తరవాత రాజులను ఎన్నుకునే పద్ధతి ఇండియాలో తొలగిందని గ్రీక్ యాత్రికుడు మెగస్తనీస్ వ్రాశాడు. అయినా, ఒక రాజ్యానికి నిర్వివాదమైన వారసుడు లేనప్పుడు ప్రజలు రాజును ఎన్నుకునేవారు.

రాజుల ఎన్నికకు సంబంధించిన ప్రసక్తి వేదాలలో చాలా వుంది. ఋగ్వేదంలో రాజును వుద్దేశించి ఇలా చెప్పబడింది: "రాజ్యాధికారాని నిర్వహించడానికి నీవు ఎన్నికైనావు, ప్రజలలో ఒకడివైన నిన్ను రాజుగా ఎన్నుకున్నారు ప్రజల అభ్యుదయాన్ని, సౌభాగ్యాన్ని సాధించడానికే అత్యున్నతమైన ఈ పదవి నీకు కట్టబెట్టబడింది."

అలా ఎన్నికైన రాజు జీవితాంతం ఆ పదవిలో వుంటాడు. అతడు ప్రజలకు తన కృతజ్ఞతను చెప్పుకొనడం విధి. ఇందుకు వేదాలనుంచే ఒక ఉదాహరణను పేర్కొన్నవచ్చు.

"ఓ వర్తకులారా! కార్మికులారా! రథసారథులారా! సైనికులారా! ప్రజలారా! నా విధుల నిర్వహణలో మీ అందరి సహకారాన్ని అర్థిస్తున్నాను సామంతులను, అధికారులను, గ్రామీణులను, కార్మికులను విధి నిర్వహణలో నాకు తోడ్పడవలసిందిగా కోరుతున్నాను."

మనదేశంలో ప్రజాస్వామ్యాభివృద్ధికి, నిర్దిష్టమైన పద్ధతిలో వోట్లు వేయడానికి సంబంధించిన ఉదాహరణలు మహాభారత కాలంలోవున్న రిపబ్లిక్‌లలో లభిస్తాయి.

బుద్ధుని జాతక కథలలో మొదటిదాని ప్రకారం అప్పటి రాజును మొత్తం పట్టణంలోని ప్రజలందరు కలిసి ఎన్నుకునేవారు. వివిధ ప్రాంతాలలో ఎన్నికైన ప్రతినిధుల తో డ్రా టు తో ఆ రోజులలో ప్రభుత్వం నడిచేది.

మన ప్రాచీన వ్యాకరణ శాస్త్రవేత్త పాణిని వ్రాతల ప్రకారం వోట్ల వల్లనే అప్పుడు ప్రభుత్వాలు ఏర్పడినట్టు కనిపిస్తున్నది. వోటును "ఛందం" అనేవారు. అంటే స్వేచ్ఛ అని అర్థం. అంటే స్వేచ్ఛగా అభిప్రాయాన్ని ప్రకటించడమే వోటు ముఖ్య లక్షణం.

**డాక్టర్ సత్యప్రకాశ్**

జాతక కథల ప్రకారం ఆ రోజులలో రాజుల ఎన్నిక కూడా ప్రత్యక్ష పద్ధతిలో గాని, పరోక్ష పద్ధతిలోగాని జరిగేది. పౌరులందరు ఒకచోట చేరి రాజును గాని, శాసన నిర్మాణ సభనుగాని ఎన్నుకునేవారు.

ప్రత్యర్థి అభ్యర్థులు పరస్పరం ఎలా విమర్శించుకునేవారో, ప్రజల దృష్టిని ఆకర్షించడానికి ఎలా ప్రయత్నించేవారో రెండవ జాతక కథలో పేర్కొనబడింది. రాజు తన విధులను సక్రమంగా నిర్వర్తించకపోతే ప్రజలు అతడిని తొలగించడానికి సయితం అవకాశం వుండేదని ఒక జాతక కథ పేర్కొంటున్నది.

రాజును, లేదా ఆయన సలహాదారులను ఎన్నుకొనడానికి గాని, నిర్దిష్టమైన సమస్యలపై ప్రజాభిప్రాయాన్ని తీసుకొనడానికిగాని ఎన్నికలు జరిగేవి. ఎన్నికలకు ముందు ప్రజల ఏకగ్రీవాభిప్రాయాన్ని సాధించడానికి ప్రయత్నం జరిగేది. అది ఫలించకపోతే, ఎన్నికలు జరిగేవి.

### ఓటింగ్ విధానం

స్వార్థాలోవలె వోటింగ్ మూజువాణిగాగాని, గ్రీసులోవలె చేతులెత్తడం ద్వారాగాని వోటింగు జరిగింది. లేదా బ్యాలట్లను పంచేవారుకూడా. కొన్ని చెక్కముక్కలను ఓటర్లకు పంచేవారు. అవి రకరకాల రంగులలో వుండేవి. వాటిని ఎన్నికల అధికారి లెక్కపెట్టి ఫలితాన్ని ప్రకటించేవారు. ఈఅధికారి నిష్పాక్షికుడు గాను, నిర్భీతి గలవాడుగాను, వివేకవంతుడుగాను వుండేటట్టు చూసేవారు. అతడిని ఏకగ్రీవంగా ఎన్నుకునేవారు.

వోటింగు మూడు విధాలుగా జరిగేది. మొదటి పద్ధతి రహస్యమయినది. ఈ పద్ధతిలో వోటర్లనుంచైన చెప్పిన చెక్కముక్కలను సేకరించి, రహస్యంగా లెక్కించేవారు.

రెండవ పద్ధతి ప్రకారం వోటరు తన అభిప్రాయాన్ని ఎన్నికల అధికారికి రహస్యంగా చెప్పేవాడు. మూడవ పద్ధతిలో బాహాటంగా ఓటర్లు తమ అభిప్రాయాలను చెప్పేవారు.

పాలీభావలోని కొన్నిపత్రాల ప్రకారం ఆ రోజులలో వోటింగు హక్కు సమష్టి కుటుంబ పద్ధతిపై యివ్వబడేది. విదేశీయులకు వోటింగు హక్కు వుండేదికాదు. కాని వారు దేశంలో పౌరసత్వాన్ని సంపాదించ గలిగితే, వారికి వోటింగుహక్కు వుండేది. వోటర్లు స్వేచ్ఛగా వోటు చేసేవారు, శాసన సభలలోకూడా విప్పులు వుండేవారుకాదు, వ్యాధుల వల్లగాని, ఇతర కారణాలవల్లగాని వోటింగుస్థలానికి రాలేక పోయినవారికి ప్రత్యేక సౌకర్యాలు కల్పించబడేవి.

ఓటింగులో ఏవిధమైన అన్యాయం జరిగినట్టు నిరూపించబడినా, ఆరోపించబడినా, ఆ ఎన్నికలు చెల్లక పోవడం, తిరిగి ఎన్నికలు జరగడం సంభవించేది. ఎన్నికలు చెల్లనేరవని ప్రకటించడానికి, ఫలితాల ప్రకటనను ఆపడానికి ఎన్నికల అధికారికి అధికారం వుండేది.

కాగా, మన ప్రాచీన ప్రజాస్వామిక వ్యవస్థ, వోటింగు విధానం ఇప్పటి వాటికి పెద్దగా భిన్నమైనవి కావని దీన్నిబట్టి తెలుస్తున్నది.

# ఎన్నికల గుర్తులు- అభ్యర్థుల తమాషాలు

ఎన్నికలలో తరచుగా చాలా తమాషాలు జరుగుతుంటాయి. ఒక అభ్యర్థి పిల్లలను సైకిలుపై తిప్పుతానని వాగ్దానం చేస్తాడు. మరొక అభ్యర్థి తన ఎన్నికల చిహ్నమైన ఏనుగుపై ఊరేగుతాడు. వేరొక అభ్యర్థి తన ఎన్నికల చిహ్నమైన సింహాన్ని (సజీవమైనది) తీసుకువచ్చి ఊరేగిస్తాడు. మరొక అభ్యర్థి తన ఎన్నికల గుర్తు అయిన (ఆట) గుర్రాన్ని తీసుకువచ్చి నడివీధులలో ఆడిస్తాడు. ఒక అతివాద అభ్యర్థి ఆపాదమస్తకం ఎర్రటి దుప్పటి ధరించి వీధులలో ఊరేగడం ఆకు తెల్లటి దుప్పటిని చూచి కాంగ్రెసు ఎద్దులు బెదురుతాయని అతడు అన్నాడు!

ఇదంతా ఎందుకు జరుగుతున్నదంటే, మన ప్రజాస్వామ్యం ఆదర్శాలపైన కాక, ఎన్నికల గుర్తులపై ఆధారపడివుండడం వల్లనే.

కిందటి ఎన్నికలలో పంజాబ్‌లో ఒక ఇండిపెండెంట్ అభ్యర్థి కోడిపెట్టను తన ఎన్నికల చిహ్నంగా ఎన్నుకున్నాడు, ఎన్నికలముందు అతడు వేలాది కోడిపెట్టలను తీసుకువచ్చి, నియోజకవర్గంలోని గ్రామాలలో వదలిపెట్టాడు. దురదృష్టవశాత్తు, ఆ ప్రాంతమంతా అడవికి సమీపం. అందువల్ల నక్కలువచ్చి కొన్ని కోళ్ళను తినేశాయి. మిగిలిన కోళ్లు పారిపోయాయి. ఆ మరునాడు వోటర్లు ఇది చూచి, ఆ కోళ్ళను తరిమివేసినట్టే ఆ అభ్యర్థిని తరిమివేయడం కూడా దేవుని అభిమతమని భావించి అలా చేశారు!

యు. పి. లోని ఒక కొండ ప్రాంతంలో ఒక అభ్యర్థి సింహాన్ని తన ఎన్నికల చిహ్నంగా ఎన్నుకున్నాడు. ఆ అభ్యర్థి ఏజెంటు ప్రచారం సందర్భంలో ఒక గ్రామంవెళ్ళి, ఆ రాత్రి అక్కడ మకాం చేశాడు. ఆ రాత్రి సమీపారణ్యంలోని ఒక సింహం గ్రామంలో చొరబడి, కొన్ని పశువులను తినివేసింది. ఆ అభ్యర్థి తన ఎన్నికల చిహ్నంగా సింహాన్ని ఎన్నుకున్నందువల్ల అసలు సింహానికి కోపం వచ్చిందని గ్రామీణులు భావించి, ఆ ఏజెంటును తమ వూరినుంచి తరిమికొట్టడమేకాదు- ఆ అభ్యర్థిని వోడించారు కూడా.

యు.పి. లోని బందా జిల్లాలో ఒక ఇండిపెండెంటు అభ్యర్థి తన ఎన్నికల గుర్తుగా ఏనుగును ఎన్నుకున్నాడు. అతడు ఒక ఏనుగును అద్దెకు తీసుకుని. నియోజకవర్గమంతా తిరిగాడు. ఆ ఏనుగుతో పాటు అతడు ఒక నమూనా బ్యాలటు పెట్టెను తీసుకువచ్చాడు. బ్యాలట్ పేపర్లను ఆ ఏనుగు ఆ పెట్టెలోవేసేది. ఇది జనానికి చిత్రంగా వుండేది.

మీర్జాపూర్‌లో కాంగ్రెసు, జనసంఘం అభ్యర్థులిద్దరే పోటీచేస్తున్నారు. ఒక స్త్రీ ఓటరును ఎవరికి ఓటుచేస్తావని అడిగితే, ఆమె కాంగ్రెసును అడేపనినిగా తిట్టింది. కాని తీరా ఆమె తన ఓటును మాత్రం కాడిజోడెద్దుల గుర్తుకే వేసింది. అదేమంటే, ఎద్దులే కదా మనకు ఆహారం పెట్టేదని ఆమె అన్నది.

బీహార్‌లోని చంపరన్‌లోని ఒక ఓటరు పాలనిచ్చే ఆవు గుర్తుకుగాని, గేదెకుగాని తన ఓటు నిస్తానన్నాడు. అలాంటి గుర్తులు లేవనేసరికి అతడు ఓటు చేయకుండా వెళ్ళిపోయాడు.

రాజస్థాన్‌లో ఒక వోటరు తాను గేదె గుర్తుకే ఓటు చేస్తానని పట్టుబట్టింది. కాని, అలాంటి గుర్తులేదని ఆమెకు తెలుపబడింది. తనభర్త ఒంటె గుర్తుకు ఓటు చేశాడని, తమ ఇంటిలో ఒంటె, గేదె వున్నవని, అందువల్ల తాను గేదెకు వేయకతప్పదని ఆమె అన్నది. కాని, గేదె గుర్తు లేనందువల్ల ఆమె ఇంటికి తిరిగి వెళ్ళిపోయింది.

కేరళలో ఒక ఇండిపెండెంట్ అభ్యర్థి ఎన్నికల చిహ్నం జ్యోతి. అందువల్ల, ఆయన, ఆయన అనుయాయులు ఒకజ్యోతిని పుచ్చుకుని సాయంత్రమయే సరికల్లా వీధులలో ప్రత్యక్షమయ్యేవారు. ఒకరోజున ఒక అనుచరుని చేతిలోని కాగడా ఒక పూరి గుడిసెకు అంటుకున్నది. ఆ చుట్టు ప్రక్కల వున్న పాకలన్ని దగ్ధమైనాయి. ఆ దెబ్బతో అభ్యర్థికి వోట్లుమాట దేవుడెరుగు. దేహశుద్ధి అయింది.

ఢిల్లీలో రాణాజంగ్ బహదూర్ అనే అభ్యర్థి ఎన్నికల చిహ్నం లాంతరు. ఆయన పట్టణగలుకూడా లాంతరు పుచ్చుకు తిరిగేవాడు. ఆ ఎన్నికలలో ఆయన గెలుపొందాడు.

యు. పి. లో ఒక గ్రామంలోని జనసంఘం అభ్యర్థికి హఠాత్తుగా ఒక ఆలోచన వచ్చింది. అతడు ఆ పూరంతా తన ఎన్నికల చిహ్నమయిన దీపాలతో అలంకరించాడు. కాని, ఆ రాత్రి ఆయన దీపాలు వెలిగించిన వెంటనే పెద్ద గాలి వచ్చి ఆదీపాలన్నీ ఆరిపోయాయి. ఆ అభ్యర్థి ఓడిపోవడం శాయమని భావించిన ప్రజలు ఆయనకు ఓటు వేయలేదు.

బర్నాల్ నియోజకవర్గంలోని ఒక అభ్యర్థి ఎన్నికల చిహ్నం సింహం. అందువల్ల అతడు బోనులో సింహాన్ని తీసుకువచ్చి వీధులలో ఆడించాడు. ఇవన్నీ లోగడ జరిగిన ఎన్నికల తమాషాలు. ఈ సారి ఈ తమాషాలు కొంచెం తగ్గినట్టున్నాయి.

## పోలింగ్ విశేషాలు:

## "చెప్పినట్టు ఓటు వేశాను ఇస్తానన్న డబ్బు ఇవ్వండి"

### —ఒక స్త్రీ ఓటరు అభ్యర్థన

వెల్లూరు, ఫిబ్రవరి 17— "నన్ను కోరిన ప్రకారం నేను ఓటువేశాను. నాకు ఇస్తానని వాగ్దానం చేసిన డబ్బు ఇవ్వండి" అని నిన్న రాణిపేట నియోజకవర్గంలోని తలంపై పోలింగ్ కేంద్రంలో ఒకస్త్రీ ఓటరుపోలింగ్ అధికారులను అడిగింది.

దానికి పోలింగ్‌సిబ్బంది సమాధానమిస్తూ తమకే ఓటుచేయమని అడిగిన పార్టీ వారివద్దకు వెళ్ళి, వారుయిస్తామన్న డబ్బు వసూలు చేసుకొనవలసిందిగా సలహా ఇచ్చారు.

దీనితో పాపం ఆ మహిళ యింటికి తిరిగి వెళ్లిపోయింది.

### అన్ని గుర్తులపైన ముద్ర

వెల్లూరు జిల్లాలోని షెడాక్కం పోలింగ్ కేంద్రంలో కొందరు ఓటర్లు బ్యాలెట్ పత్రాలపైన అన్ని గుర్తులపైన తమ ఓటు ముద్రలు వేసి ఆ పత్రాలను పోలింగ్ అధికారులకు ఇచ్చారు.

మరి కొందరు ఇలా అన్ని గుర్తులపైన ముద్రలు వేసి ఆ పత్రాలను రిటర్నింగ్ ఆఫీసర్ ఎదుట చించివేశారు.

### సాహసోపేతమైన కుటుంబం

జైపూర్, ఫిబ్రవరి 17— దుంగర్‌పూర్ నగరంలోని ఒక కుటుంబంలో ఒక వ్యక్తి మరణించాడు. అయితే మరణించిన వ్యక్తి కర్మకాండకు హాజరు కాకముందే ఆ కుటుంబ సభ్యులు పోలింగ్ కేంద్రానికి వెళ్ళి తమ ఓట్లు వేసివచ్చారు.

### ధరల పెరుగుదల పట్ల ఓటర్ల నిరసన

ఛాప్రా (బీహార్), ఫిబ్రవరి 17— మొన్న బుధవారంనాడు శరణ్ జిల్లా బరౌలీ అసెంబ్లీ నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రంలో నూటికి పదిమంది ఓటర్లు మాత్రమే తమ హక్కును వినియోగించుకున్నారు.

ఓటర్లు చాలామంది పోలింగ్ కేంద్రానికి వెళ్ళారు. అయితే బియ్యం ధర పెరుగుదల పట్ల నిరసనగా తాము ఓటు హక్కు వినియోగించుకొనబోవడం లేదని వారు ప్రిసైడింగ్ ఆఫీసర్‌కు తెలిపారు.

### అత్యధికంగా ఓట్లు పోల్ అయిన కేంద్రం

బెంగుళూరు, ఫిబ్రవరి 17 — కోలారు జిల్లాలోని ఒక పోలింగ్ కేంద్రంలో నూటికి 99.22 వంతుల ఓట్లు పోల్ అయినవి.

ఇంత హెచ్చుసంఖ్యలో ఎక్కడా ఈసారి ఓట్లు పోల్ అయినట్టు వార్తలు రాలేదు.

కాగా రాయచూర్ జిల్లాలోని ఒకపోలింగ్ కేంద్రంలో నూటికి 2.5 వంతుల ఓట్లు మాత్రమే పోల్ అయినవి. ఇది అన్నిటి కంటె తక్కువ.

### పోలింగ్ కేంద్రంవద్ద ఉద్రిక్తత

మెతిహ(బీహార్) ఫిబ్రవరి 17—ఈనెల 15వ తేదీన చంపారన్ జిల్లాలోని ఘోర సహన్ నియోజకవర్గంలోని ఒక పోలింగ్ కేంద్రంవద్దకు కాంగ్రెసు కార్యకర్త ఒకరు తుపాకి చేతపట్టుకుని జీపులో రావడంలో అక్కడ కొంత ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది.

డ్యూటీలో వున్న ఒక పోలీసు కానిస్టేబుల్ ఆ తుపాకిని లాగుకున్నాడు.

### సోదరుల మధ్య పోటీ

భోపాల్, ఫిబ్రవరి 17—నిన్న పోలింగ్ జరిగిన రాయిసూర్ జిల్లా ఘోర్‌ఘోడా నియోజకవర్గంలో ఇద్దరు సోదరులు ఒకరిలో ఒకరు పోటీచేశారు.

వారిలో ఒకరు కాంగ్రెసు అభ్యర్థిగాను, మరొకరు జనసంఘం అభ్యర్థిగాను పోటీ చేశారు. వీరు కాక మరొక పి. ఎస్. పి. అభ్యర్థి కూడా ఈ పోటీలో వున్నాడు.

## శ్రీ రఘురామయ్యకు ప్రజా సంఘాల మద్దతు

### మంగళగిరి ప్రముఖుల విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మంగళగిరి, ఫిబ్రవరి 17—కేంద్ర మంత్రి, పరిపాలనాదక్షులు, గుంటూరు పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెసు అభ్యర్థి శ్రీ కొత్త రఘురామయ్యకు ఓట్లు ఇచ్చి అఖండ విజయం చేకూర్చవలసినదిగా ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ ఇక్కడి పెక్కు ప్రజా సంఘాలకు చెందిన ప్రముఖులు సంయుక్త ప్రకటన చేశారు.

ఆంధ్ర రాష్ట్ర వెనుకబడిన జాతుల సంఘం అధ్యక్షులుగా పెక్కేండ్లుకృషి చేసిన శ్రీ తులాబండుల నాగేశ్వరరావును మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గానికి ఎన్నుకొనవలసినదిగా కూడా వారు తమ విజ్ఞప్తిలో పేర్కొన్నారు.

రాజకజన సేవా సంఘం, యాదవ సంఘం, విశ్వబ్రాహ్మణ సంఘం, స్వర్ణకారక సంఘం, లాలూకా హరిజన, గిరిజన క్రైస్తవ సంఘం, హరిజన సంఘం, ఎరుకుల సంఘాలకు చెందిన ప్రముఖులు డాక్టర్ కె. ఆంజనేయులు, బైరబోయిన బాలకోటయ్య, చేబ్రోలు సాంబయ్య, తెనాలి చంద్రయ్య చాద్యులు, బుల్లా శ్రీనివాసరావు, బుల్లా దుర్యయ్య, కంపా పున్నయ్య, లంజమన్ సభ్యులు మహమ్మద్ అబుల్ రజీక్, "పంచాయతీ రాజ్యం" పత్రిక సంపాదకులు శ్రీ చిర్రావూరు నాగభూషణా చార్యులు, మంగళగిరి సర్పంచ్ శ్రీ పువాకా వీరాస్వామి కలిసి ఈ ప్రకటన చేశారు.

### బహిరంగ సభలు

శ్రీయుతులు బుల్లా శ్రీనివాసరావు, కొండా సుబ్బారెడ్డి దామర్ల రమాకాంతరావు, అనపరెడ్డి వెంకట్రామరెడ్డి, గోలి వీరాంజనేయులు ప్రభృతులు కాజ, నంబూరు, అత్కూరు, పదితర గ్రామాల హరిజన వాడలలో కాంగ్రెసు ఎన్నికల ప్రచారాన్ని ఉధృతంగా కొనసాగిస్తున్నారు. బహిరంగ సభలు జరపడమేకాక, చిన్నచిన్న సమావేశాలద్వారా హూదా కాంగ్రెసును గెలిపించవలసిన ఆవశ్యకతను గురించి వారు ఓటర్లకు వివరిస్తున్నారు.

హరిజనులలో అత్యధిక భాగం కాంగ్రెసును బలపరుస్తున్నట్టు, ముఖ్యంగా పార్లమెంటుకు శ్రీ కొత్త రఘురామయ్యను, అసెంబ్లీకి ప్రతులబండుల నాగేశ్వరరావును గెలిపించడానికి వారు నిర్ణయించుకున్నట్టు వినవస్తున్నది.

(వ పేజీ తరువాయి)

అసెంబ్లీ స్థానాలలో రెండు ఎజెండాకు చెందిన కమ్యూనిస్టుపార్టీల అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

రేపు జరిగే ఎన్నికలలో మొత్తం మూడు లోకసభ, 13 అసెంబ్లీ నియోజకవర్గాలలో ముఖాముఖి పోటీ జరుగుతుంది.

ఈ పోలింగ్‌లో 67,18,588 మంది ఓటర్లు, లోకసభకు 1. మందిని రాష్ట్ర అసెంబ్లీకి 78 మంది అభ్యర్థులను ఎన్నుకోవలసి వుంది.

రేపు సాయంత్రం అయిదుగంటలకు రాష్ట్రంలోని మూడింట రెండు భాగాల పోలింగ్ పూర్తి అవుతుంది.

రేపు పోలింగ్ జరగనున్న 13 లోకసభ స్థానాలకు 42 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. పార్టీల వారిగా వివరాలు: కాంగ్రెసు 13, డి. ఎం. కె. 7. ఇండిపెండెంట్లు 9, జనసంఘం 2, స్వతంత్రపార్టీ 4, మితవాద కమ్యూనిస్టుపార్టీ 4, అతివాద కమ్యూనిస్టు పార్టీ రెండు, పి. ఎస్. పి. ఒకటి.

### రాజస్థాన్‌లో 67 అసెంబ్లీ నియోజకవర్గాలలో పోలింగ్

జైపూర్, ఫిబ్రవరి 17— రాజస్థాన్‌లో రెండవ ఘట్టం పోలింగ్ రేపు 67 అసెంబ్లీ నియ

# మంచూరియాలో 400 మంది మావో అనుచరుల అరెస్టు

## టాలీన్, ఉషన్ ప్రాంతాలలో జరిగిన సంఘర్షణలలో ముగ్గురు రెడ్‌గార్డుల మృతి

టోక్యో, ఫిబ్రవరి 17—

మావో వ్యతిరేకవర్గంవారు సైన్యం మద్దతుతో మంచూరియా జిల్లాలో దక్షిణ ప్రాంతాన్ని హస్తగతం చేసుకొని, నాల్గు వందలమందికి పైగా మావో అనుయాయులను అరెస్టుచేసినట్టు పీకింగ్ నుంచి జాపనీస్ విలేకరి తెలియచేశారు.

మంచూరియా, క్వాంటుంగ్‌ల మధ్య సరిహద్దులో వున్న పాంగ్ టౌన్‌ను మావో స్వాధీనం చేసుకున్న తర్వాత 15వ తేదీ సాయంత్రం 5.00 గంటలకు రైలుద్వారా నరకు రవాణామరద్దుచేసినట్టు తెలుస్తున్నది.

ముగ్గురు మావోఅనుయాయులు ఆసంఘర్షణలలో మరణించినట్టు పీకింగ్‌లోని కుడ్య వార్తాపత్రికలు పేర్కొన్నవని పీకింగ్‌లోని జాపనీస్ విలేకరి పేర్కొన్నారు.

టాలీన్, ఉషన్ ప్రాంతాలలో ఈసంఘర్షణలు జరిగినవని, అక్కడ పరిస్థితి ఇంకా ఉద్రిక్తంగానే వున్నదని ఆ పత్రిక వివరించింది.

### ఫ్యూకిన్ రాష్ట్రంలో మావో వ్యతిరేకుల అణచివేత

హాంకాంగ్, ఫిబ్రవరి 17— ఫ్యూకిన్ రాష్ట్రంలో మావో సేటుంగ్ వ్యతిరేకులు దాడులను పైన్యం అణచివేసినట్టు పీకింగ్ రేడియో నిన్న రాత్రి వెల్లడించింది.

మావో వ్యతిరేకులు సైన్యంపై దాడిచేశారని, విప్లవ వ్యతిరేక సమావేశాలను, విన్యాసాలకు జరపడానికి యత్నించారని ఆ సందేశంలో పేర్కొన్నారు.

### టిబెట్‌లో సంఘర్షణలు

తైపి, ఫిబ్రవరి 17— మావో సేటుంగ్ అనుకూల, వ్యతిరేక శక్తుల మధ్య సంఘర్షణలు టిబెట్‌అంతటా వ్యాపించినట్టు తైవాన్ అధికార వార్తాసంస్థ తెలియజేసింది.

ఈ సంఘర్షణల వల్ల టెక్యూన్-టిబెట్ ప్రధాన రహదారి మార్గం దెబ్బతిన్నదని కూడా ఆ వార్తాసంస్థ వివరించింది.

### రెడ్‌గార్డులకు చైనీస్ కమ్యూనిస్టు పార్టీ హెచ్చరిక

టోక్యో ఫిబ్రవరి 17— ప్రజల కోరుకున్నారన్న సాకతో పార్టీ సభ్యులను తొలగించడంగాని పరిష్కరించడంగాని చేయరాదని చైనీస్ కమ్యూనిస్టుపార్టీ కేంద్రనంపం నిన్న రెడ్‌గార్డులను గట్టిగా హెచ్చరించింది.

పార్టీ అధికారాన్ని రెడ్‌గార్డులు ఉల్లంఘించరాదని కూడా ఆ పార్టీ హెచ్చరించినట్టు పీకింగ్‌లోని కుడ్య వార్తా పత్రికలు తెలియచేస్తున్నవి.

### మావో సేటుంగ్‌పై ప్రావ్దా నిశిత విమర్శ

మావో సేటుంగ్ మార్క్సిజాన్ని వెన్నుపోటు పొడుస్తున్నాడని, తన, తన ముఠా ప్రయోజనాలకోసం సోవియట్‌ని, విప్లవాన్ని, తుదకు చైనా ప్రజలను కూడా త్యాగం చేయడానికి వెనుదీయడని సోవియెట్ కమ్యూనిస్టు పార్టీ వార్తాపత్రిక "ప్రావ్దా" నిన్న నిశితంగా విమర్శించింది.

మావో సేటుంగ్ సామ్రాజ్యవాదులతో మైత్రికోసం ప్రాకులాడుతున్నాడని, వీరోచిత వియత్నాం ప్రజలను వెన్నుపోటు పొడవడం ద్వారా అమెరికన్ సామ్రాజ్యవాదులకు తోడ్పడుతున్నాడని ఆ పత్రిక విమర్శించింది.

మావో, ఆయన ముఠా జాతీయ, అంతర్జాతీయరంగాలలో మరింత దుందుడుకు లకు విధానాలను అవలంబించడానికి సన్నద్ధులౌతున్నారని కూడా ప్రావ్దా విమర్శించింది.

### సోవియెట్ నాయకత్వంపై పీకింగ్ ఆరోపణలు

సోవియెట్ నాయకత్వం సాంస్కృతిక విప్లవాన్ని ప్రతిఘటించేవారిని సమర్థిస్తున్నదని చైనా నిన్న అధికారిత్వ ప్రకటించింది. అధికారంలో వుండి పెట్టుబడిదారి విధానాలను అనుసరిస్తున్న కొద్దిమంది వ్యక్తులను సోవియెట్ నాయకులు బలపరుస్తున్నారని పీకింగ్ పీపుల్స్ డెయిలీ నిన్న ఆరోపించింది.

### ఇద్దరు చైనీస్ కళాకారుల బహిష్కరణ

మావో సిద్ధాంతాలను వ్యతిరేకిస్తూ బూర్జువా విధానాలను అనుసరిస్తున్నారన్న ఆరోపణపై ఇద్దరు చైనా కళాకారులను బహిష్కరించినట్టు నవచైనా వార్తాసంస్థ వెల్లడించింది.

బ్రిటిష్ ప్రధాని విల్సన్‌తో ఇటీవల జరిపిన చర్చలలో సోవియెట్ ప్రధాని కోసిగిన్ వియత్నాం ప్రజలను వెన్నుపోటు పొడుస్తున్నారని చైనా నిన్న ఆరోపించింది.

# వియన్నాలో టిటో హత్యకు విఫలయత్నం

వియన్నా, ఫిబ్రవరి 17— ప్రెసిడెంట్ టిటోను హత్యచేయడానికి నిన్న రాత్రి ఇక్కడ జరిగిన ఒక ప్రయత్నాన్ని భగ్నం చేసినట్టు ఆస్ట్రియన్ పోలీసులు చెప్పారు.

ప్రవాసంలో వున్న ఒక యుగోస్లావియా దేశస్థుడు ప్రెసిడెంట్ టిటో బసచేస్తున్న హోటల్ ముందుకు ఆయుధాలతో వచ్చాడని వారు చెప్పారు.

అతను పశ్చిమ జర్మన్ మంచి చట్టబద్ధంగా దేశంలో ప్రవేశించినట్టు పోలీసులు చెప్పారు.

# శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య

## కామన్వెల్తు రాజ్యాల పార్లమెంటు ప్రతినిధిగా అమెరికాలో పర్యటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కర్నూలు, ఫిబ్రవరి 17— కామన్వెల్తు రాజ్యాల పార్లమెంటు ప్రతినిధులుగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య, ఒరిస్సాకు చెందిన శ్రీ ఎరిగ్ అమెరికాలో పర్యటించ మన్నారు. వీరు 28వ తేదీన న్యూఢిల్లీ నుంచి బయలుదేరారు.

శ్రీ పి. వెంకటసుబ్బయ్య పార్లమెంటు ప్రతినిధిగా రష్యా, జపాన్, ఇంగ్లండ్ తదితర విదేశాలలో లోగడ పర్యటించారు.

శ్రీ పి. వెంకటసుబ్బయ్య ప్రస్తుతం సంధ్యాల పార్లమెంటు నియోజకవర్గానికి కాంగ్రెసు అభ్యర్థిగా పోటీ చేశారు. 1957, 62 ఎన్నికలలో కూడా అత్యధిక మెజారిటీతో ఆయన గెలుపొందారు.

# పాలకొల్లు, ఆచంట నియోజకవర్గాలలో కాంగ్రెస్ నెగ్గే సూచన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పాలకొల్లు, ఫిబ్రవరి 16— పాలకొల్లు, ఆచంట (రిజర్వ్‌డ్) నియోజకవర్గాలలో నిన్న పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. దాదాపు 70 శాతం ఓట్లు పోలయ్యాయి.

పోలింగ్ ఉదయం చురుకుగా వున్నది. ఎలాంటి సంఘటనలు జరగలేదు.

కాంగ్రెసు అభ్యర్థులు గెలుపొందే అవకాశాలు బాగా వున్నవి.

# నాగ దుండగుల దుశ్చర్య

## పోలింగ్ అధికారులను ఎత్తుకొని వెళ్ళిన సంఘటన

ఇంఫాల్, ఫిబ్రవరి 16— ఇంఫాల్ తూర్పు సబ్‌డివిజన్‌లోని ఒంగిత నియోజకవర్గంలో ఇతామ్ పోలింగ్ బూత్‌లో ఓటింగ్ జరిగిన తర్వాత బ్యాలట్ పెట్టెలతో ఇంఫాల్‌కు తిరిగి వస్తున్న పోలింగ్ అధికారుల బృందాన్ని నాగ దుండగులు ఎత్తుకొనివెళ్ళారు.

ఈ అధికారుల బృందంలో ఆరుగురు మణిపూర్ రైఫిల్స్ సైనికులు కూడా ఉన్నారు. నాగదుండగులు దారి కాచి ఈ పని చేశారు.

ఈ సమాచారం అందగానే మణిపూర్ రైఫిల్స్ బలీయమైన జట్టు ఒకటి పంపబడింది.

పోలింగ్ అధికారులను బ్యాలట్ పెట్టెలతో చెక్కు చెదరకుండా నేటిసాయంత్రం నాగ దుండగులు వదలివేశారు.

# ఓమాన్ జలసంధిలో లాంచి మునిగి 250 మంది మృతి

టెహరాన్, ఫిబ్రవరి 16— ఓమాన్ జలసంధిలో పెద్ద తుఫాన్ కారణంగా ఒక మోటార్ లాంచి తలక్రిందులై దాని లో వున్న 250 మంది ప్రయాణీకులు నీటి పాలయ్యారని "కయిహాన్" పత్రిక నేడు తెలియజేసింది.

ఈ 250 మందిలో భారతీయులు, ఇరాన్ దేశస్థులు, అరబ్బీయులు ఉన్నారు.

మృతదేహాలకోసం విమానాలద్వారాను, నౌకల సహాయంతోను అన్వేషణ సాగిస్తున్నట్టు ఆ పత్రిక వెల్లడించింది. ఈ లాంచి బెహరీన్‌నుంచి దూబే వెడుతున్నదట.

# అగ్నిప్రమాదంలో నల్గురి సజీవ దహనం

## పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరులో

హైదరాబాద్, ఫిబ్రవరి 16— పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరులో నిన్న జరిగిన అగ్నిప్రమాదంలో నలుగురు సజీవంగా కాలినపోయారు.

వీరి వయస్సు వివరాలు పురుషులైంది, స్త్రీలైంది ఇంకా తెలియరాలేదు.

ఈ ప్రమాదంలో రు. 60 వేల ఆస్తి, కొన్ని కరెన్సీ నోట్లు కాలిపోయాయి.

ఈ అగ్నిప్రమాదంలో 90 గుడిసెలు, 15 బస్తాల బియ్యం దగ్ధమైనాయి.

# హిమాచల్ ప్రదేశ్‌లోను, త్రిపురలోను నేడే పోలింగ్

## ఆంధ్రప్రదేశ్, మద్రాసు సమేతంగా మరి ఎనిమిది రాష్ట్రాలలో వోటింగ్ కొనసాగింపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17—

నాల్గవ జనరల్ ఎన్నికల సందర్భంలో హిమచల్‌ప్రదేశ్, త్రిపుర, లక్కదీవులలో రేపు పోలింగ్ ప్రారంభం కానున్నది.

ఆంధ్ర, మద్రాసులతో సహా మరి ఏడు రాష్ట్రాలలో కూడా పోలింగ్ కొనసాగుతుంది.

ఆంధ్ర ప్రదేశ్, గుజరాత్, మద్రాసు, మహారాష్ట్ర, రాజస్థాన్ రాష్ట్రాలలో ఇంతకు ముందు ఒక ఘట్టం పోలింగ్ ముగిసింది.

రేపు పోలింగ్ మొత్తం 329 లోకసభ స్థానాలలోను, 46 లోకసభ స్థానాలలో పూర్తిగాను, 33 లోకసభ నియోజకవర్గాలలో పాక్షికంగాను జరుగుతుంది.

### మద్రాసు రాష్ట్రంలో రెండవ ఘట్టం పోలింగ్

మద్రాసు, ఫిబ్రవరి 17— మద్రాసు రాష్ట్రంలో రేపు రెండవ ఘట్టం పోలింగ్ సందర్భంలో రెండు లోకసభ, 13 అసెంబ్లీ నియోజకవర్గాలలో కాంగ్రెసుపార్టీ, ద్రవిడ మున్నేత్రకజగం మధ్య ముఖాముఖి పోటీ జరుగుతుంది. ఒక లోకసభ, మూడు

(మిగతా 2 వ పేజీలో)

### కడపలో అంధుల సంక్షేమ సంఘం సమావేశం

కడప, ఫిబ్రవరి 17— అంధుల సంక్షేమ సంఘం పర్యవసర్య సమావేశం ఇటీవల శ్రీమతి రాజ్యలక్ష్మి, నాగరాజన్ అధ్యక్షతన జరిగినది.

ప్రధాన కార్యదర్శి శ్రీ బి. సి. ఓబులరెడ్డి అంధుల యోగక్షేమాలకు చేసిన కార్యక్రమాలను వివరించి, అంధ పాఠశాల ఉపాధ్యాయులు శ్రీ ఎస్. చిన్నయ్యను యావజ్జీవ సభ్యునిగా చేసినందుకు అభినందించి, ఈ సంఘం అభివృద్ధికై ప్రజలు సంస్థలో విరివిగా సభ్యులుగా చేరి సహకరించవలసినదిగా అభ్యర్థించారు.

జాతీయ అంధుల సంక్షేమ శాఖ వారి జండా దినోత్సవాన్ని జయప్రదం చేయవలసిందిగా ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

సంస్థకు తోడ్పడిన ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారికిని, తిరుపతి దేవస్థానాధికారులకును జాతీయ సంక్షేమ అనుబంధ శాఖ-హైదరాబాద్ వారిని అభినందించారు.

# గాజుల లంక హత్య సందర్భంలో అయిదుగురి అరెస్టు

హైదరాబాద్, ఫిబ్రవరి 16— గుంటూరు జిల్లాలో కొల్లూరుకు సమీపంలో గల గాజులలంకలో నిన్న జరిగిన ఇద్దరు కమ్యూనిస్టు కార్యకర్తల హత్య సందర్భంలో అయిదుగురు వ్యక్తులను కస్టడీలోకి తీసుకొన్నట్టు ఇక్కడ అధికార సమాచారంద్వారా తెలుస్తున్నది.

### నైవ్యంలోకి గుమాస్తాల రిక్రూట్‌మెంటు

గుంటూరు, ఫిబ్రవరి 17— నైవ్యం, నౌకా దళాలలోకి గుమాస్తాల రిక్రూట్‌మెంట్ ఈ కింది ప్రాంతాలలో ఫిబ్రవరి నెలలోని ఆయా తేదీలలో జరుగుతుంది.

22వ తేదీన విజయవాడ-ఎంప్లాయ్‌మెంట్ ఆఫీసువద్ద, 23వ తేదీన ఏలూరు-పి. డబ్ల్యు. డి. ఇన్‌స్పెక్షన్ బంగళా, 24న కాకినాడ-ఎంప్లాయ్‌మెంటు ఆఫీసు, 25వ విశాఖపట్నం.

### శ్రీ రాజగోపాలరావు రిట్ త్రోసివేస్తూ హైకోర్టు తీర్పు

హైదరాబాద్, ఫిబ్రవరి 16— విజయవాడ (తూర్పు) అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 6, 7, 8 భాగాలను విడదీసి పశ్చిమ నియోజకవర్గంలో కలపడం చెల్లనేరదని కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థి శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు దాఖలు చేసిన రిట్ దరఖాస్తును త్రోసివేస్తూ నేడు హైకోర్టు తీర్పు చెప్పింది.

మైసూరు ప్రభుత్వం బెంగుళూరు తమిళ సంఘానికి భవన నిర్మాణం నిమిత్తం 52 వేల రూపాయలను గ్రాంటుగా మంజూరు చేసింది.

వైమానిక దళాధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ అర్జున్‌సింగ్ నికోబార్ దీవులకు వెళ్ళినప్పుడు ఆక్కడ బిషప్ జె రిచర్డ్‌సన్ ఆయనకు సన్మానపత్రం సమర్పించారు.

# ఖైరతాబాద్ నియోజకవర్గంలో అధికశాతం ఓట్లు పోలింగ్

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 17—

కార్మికమంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి పోటీచేసిన ఖైరతాబాద్ నియోజకవర్గంలో, జంటనగరాలలో అన్ని నియోజకవర్గాల కంటె ఎక్కువశాతం, 60 శాతం, ఓట్లు పోలయ్యాయి

జంటనగరాలలో గల 11 నియోజకవర్గాలలో గగనమహల్‌లో తక్కువశాతం 44.4 శాతం ఓట్లు పోలయ్యాయి. ఇక్కడ కాంగ్రెసుకు చెప్పుకోదగ్గ పోటీలేదు.

జంటనగరాలలో ఈ 11 నియోజకవర్గాలలో ఎన్నికలు గత బుధవారం ముగిశాయి. ఆయా నియోజకవర్గాలలో ఈక్రింది శాతంలో ఓట్లు పోలయ్యాయి.

ముషీరాబాద్-52.2, గగనమహల్-44.4, మహరాజ్‌గంజ్-59.2 మలక్‌పేట-55.5, యాకుత్‌పుర-54.3, చార్మినార్-57, అసిఫ్‌నగర్-50, ఖైరతాబాద్-60, సీతారాంబాగ్-52, సికిందరాబాద్, సికిందరాబాద్ కంటోన్మెంట్-50 శాతంపంటున.

# రెట్టింపైన మద్రాసు నగర ఓటర్లు

## రాష్ట్రం మొత్తంమీద ఓటర్ల సంఖ్యలో 50 శాతం పెరుగుదల

మద్రాసు, ఫిబ్రవరి 17— జనరల్ ఎన్నికలలో ఇప్పటికి మద్రాసునగరంలో ఓటర్ల సంఖ్య రెండింతలైంది.

ఇప్పటి జనరల్ ఎన్నికలకు మద్రాసు ఓటర్ల సంఖ్య 11,25,459, 1952 లో ఓటర్ల సంఖ్య 5,95,235.

1952 ఓటర్లతో పోలిస్తే మద్రాస్ రాష్ట్రంలో ఓటర్ల సంఖ్య 50 శాతం పెరిగింది. ఇప్పుడు మద్రాసురాష్ట్ర ఓటర్లసంఖ్య 2,079,6846, 1952 లో 13726716.

1962 లో పోల్చిచూస్తే మద్రాసు రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో 50 శాతం ఓటర్లసంఖ్య పెరిగింది. పశ్చిమకనుమలలోని నీలగిరి ఓటర్ల సంఖ్య 219993కు పెరిగింది.

# ఎన్నికల సందర్భంలో హైదరాబాద్‌జిల్లాలో కల్లుదుకాణాల బంద్

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 17— తాండూరు వికారాబాద్, చేవెళ్ళ, ఇబ్రహీంపట్నం మెదివర్ అసెంబ్లీ నియోజకవర్గాలలో నేటి ఉదయం 4 గంటల నుంచి 18 వ తేదీ ఉదయం 10 గంటలవరకు కల్లు, సారా దుకాణాలన్నంటిని మూసివేయవలసిందిగా కలెక్టరు ఉత్తర్వు చేశారు.

ఆ నియోజకవర్గాలలో 18వ తేదీన ఎన్నికలు జరుగనున్న దృష్ట్యా కలెక్టర్ ఈ ప్రకటన చేశారు.

### కడలూరు సమీపంలో తొమ్మండుగురి మృతి

## కల్లు త్రాగిన ఫలితం

కడలూరు, ఫిబ్రవరి 17 — ఇక్కడకు అరుమైళ్ళ దూరంలో వున్న తిరుమానికుజి గ్రామంలో కొంతమంది హరిజనులు కల్లు త్రాగగా వారిలో తొమ్మండుగురు అక్కడికక్కడే వెంటనేమరణించారు. మరొక పద ముగ్గురిని ఆసుపత్రిలో చేర్చారు.

మరణించిన వారిలో నలుగురు పసివారున్నారు.

ఈ వ్యక్తులు వాంతులుచేయగా ఆపదార్థం తిన్న మూడు కుక్కలు, రెండు కోడి పెట్టలుకూడా చనిపోయారు.

తిరుపాపులియూరు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

### కేంద్ర ఆర్థిక మంత్రి కారుపై దాడి

కలకత్తా, ఫిబ్రవరి 17 — హుగ్లీ జిల్లా ధనైకల పోలీస్‌స్టేషన్ క్రిందఉన్న ఇచ్చాపూర్‌గ్రామంలో ఒక ఎన్నికల సమావేశంలో ప్రసంగించడానికి కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ కనీన్‌చౌధురి వెడుతుండగా ఆయన కారుపై కొందరు రాళ్ళతో దాడిచేశారు. ఈ సంఘటన 14 వ తేదీ రాత్రి జరిగింది.

# రాష్ట్ర థియేటర్ అసోసియేషన్‌ల సమాఖ్య ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 17— ఆంధ్రప్రదేశ్ థియేటర్ అసోసియేషన్‌ల సమాఖ్య నిన్న ఇక్కడ ఏర్పాటు చేయబడింది.

నగరంలోని 30 థియేటర్‌ల ప్రతినిధులు హాజరయిన సమావేశంలో ఈ సమాఖ్య నిర్మాణం జరిగింది.

సమాఖ్య అధ్యక్షులుగా శ్రీ అబ్బూరి రామకృష్ణారావు ఎన్నికైనారు.

ఉపాధ్యక్షులుగా శ్రీ ఎ. శ్రీరాములు, వేంపాటి రాధాకృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శిగా శ్రీ కె. వి. సుబ్బారావు, సంయుక్త కార్యదర్శులుగా శ్రీ ఇ. సీతారామయ్య, శ్రీ వి. గోవింద పాదరి, కోశాధ్యక్షులుగా శ్రీ కె. వెంకటేశ్వరరావు ఎన్నికైనారు

21 మంది సభ్యులుగల కార్యవర్గం కూడా ఎన్నుకొనబడినది. ఉర్దూ హిందీ, మరాఠీ, కన్నడ, తమిళం, బెంగాలీ అసోసియేషన్‌ల తరపున అయిదుగురు ప్రతినిధులు ఈ కార్యవర్గంలో వున్నారు.

రాష్ట్రవ్యాప్తంగావున్న అసోసియేషన్‌ల సదస్సును మేలో ఏర్పాటు చేయాలని సమాఖ్య సంకల్పించింది. ఇందునిమిత్తం ఐదుగురు సభ్యులుగల ఒక సారథ్యసంఘం ఏర్పాటు చేయబడింది.

వివిధ థియేటర్ అసోసియేషన్‌ల మధ్య సహకారాన్ని పెంపొందింపచేసి నాటకాల ఉద్యమానికి ప్రోత్సాహం కల్పించడమే ఈ సమాఖ్య ప్రధాన లక్ష్యం. అనుబంధ థియేటర్ అసోసియేషన్‌లు. అన్నింటికీ కావలసిన సహాయ సహకారాలు అందచేస్తామని సమాఖ్య ప్రధానకార్యదర్శి వాగ్దానం చేశారు.

రవీంద్ర భారతి అద్దెను 150 రూపాయల నుంచి 100 రూపాయల వరకు తగ్గించవలసిందిగా ప్రభుత్వాన్ని అభ్యర్థించడానికి సమాఖ్య నిర్ణయించింది.

# అల్లోపతి వైద్యానికి నిజాం నిరాకరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 17— పదిశం, దగ్గు, జ్వరంతో అస్వస్థులుగావున్న నైజాం నవాబు మీర్ ఉస్మాన్ అలీఖాన్ అల్లోపతి వైద్యం చేయించుకొనడానికి నిరాకరించారు.

నేటి ఉదయం ఆయనకు యునాని హకీం మందు ఇచ్చారనికింగ్‌కోఠి వర్గాల ద్వారా తెలుస్తున్నది.

హైదరాబాద్ మాజీ పరిపాలకునికి ఈ ఏడాది మే నెలతో 84 సంవత్సరాలు నిండుతాయి. ఈయన అల్లోపతి వైద్యుడు కల్నల్ కె. ఎన్. వ్యాఘే మరణించారు.

నైజాం నవాబును ఆయన పడకగదిలో ఆయన భార్యలలో ముగ్గురు మాత్రమే చూడగలిగారు. వీరిలో ఇక్బాల్ బేగం కూడా వున్నారు. వీరు త్వరలోనే హజ్ యాత్ర చేయనున్నారు.

ప్రపంచంలోకల్లా భాగ్యవంతుడని ఒకానొకప్పుడు పేరుగాంచిన నైజాం నవాబు ఇంతవరకు ఇండియా పౌరసత్వం దాటి వెళ్ళలేదు.

పాట్నా, ఫిబ్రవరి 17— పాట్నా దక్షిణ నియోజకవర్గంలోని పహారీ గ్రామంలో పోలింగ్ బూత్ సమీపంలో ప్రోగయిన దుండగులను చెదరగొట్టడానికి గ్రామ పంచాయతీ ముఖ్యుడు గాలిలో కాల్పులు జరిపాడు.

పోలింగ్ బూత్‌నుంచి కొన్ని ఖాళీగా ఉన్న బ్యాలెట్ పెట్టెలను తీసుకొని వెళ్ళడానికి ప్రయత్నం జరిగిందట.

(1 వ పేజీ తరువాయి)

టన్నుల కనగపప్పుకూడా రాష్ట్రానికి చేరింది. ఖమ్మంజిల్లాకు 40 టన్నులు కర్నూలు జిల్లాకు 40 టన్నులు పోను మిగతా కనగపప్పును హైదరాబాద్, సికిందరాబాద్ నగరాలలో రేషన్ దుకాణాలద్వారా విక్రయిస్తారు.

# విద్యార్థులపై లాఠీ, బాష్పవాయు ప్రయోగాలు

## ధరల పెరుగుదల నిరోధక సంఘం నిరసన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 17— హోటళ్ళ ధరలను తగ్గించాలని కోరుతూ ఆందోళన చేస్తున్న విద్యార్థులపై లాఠీ చార్జి జరపడాన్ని, బాష్పవాయువును ప్రయోగించడాన్ని ధరల పెరుగుదల నిరోధక సంఘం నేడు తీవ్రంగా గర్హించింది.

"అంటే ఈ సమస్యపట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నదని తేలుతున్నది" అని సంఘం కన్వీనర్ నేదొక ప్రకటన చేస్తూ పేర్కొన్నారు.

కొన్ని హోటళ్ళముందు విద్యార్థులు నేడు పికెటింగ్‌లు చేశారు. ఇవి తప్ప నగరం అంతా నేడు ప్రశాంతంగా వున్నది.

విద్యార్థుల ఆందోళనను ఈ సంఘం పూర్తిగా బలపరచింది.

జంట నగరాలలోని ప్రముఖ హోటళ్ళ ముందు సాయుధులయిన పోలీసులు నేడు గస్తీ కాస్తున్నారు.

# టెలిగ్రాఫ్ స్తంభాల రాగితీగెల దొంగలు

## రాజధానిలో సి. ఐ. డి శాఖచే పట్టివేత

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 17— టెలిగ్రాఫ్ స్తంభాల నుంచి రాగి తీగెలను దొంగిలిస్తున్న ఒక ముఠావారిని రాష్ట్ర ప్రత్యేక సి. ఐ. డి. శాఖవారు నిన్న పట్టివేశారు.

ఈ తీగెలను కొనిపోవడానికి ఉపయోగించిన ఒక కారును నగర శివార్లనుంచి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నేర స్థలంవద్దవున్న 180 కిలోల రాగి తీగెలనుకూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

మరొక కేసులో 37 కిలోల రాగితీగెలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

రాగి తీగెలను దొంగిలిస్తున్నాడన్న ఆరోపణపై అమీరుపేటలో గతవారంలో పోలీసులు అరెస్టుచేసిన ఎల్లయ్యకు 4 5 రోజుల కఠిన జైలు శిక్షను స్థానిక మాజిస్ట్రేట్ విధించాడు.

# హజ్రత్ జహంగీర్ పీరాన్ ఆలయం

## లింకురోడ్డు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం మంజూరు

హైదరాబాద్, ఫిబ్రవరి 17 — హజ్రత్ జహంగీర్ పీరాన్ ఆలయాన్ని ఇతర ప్రదేశాలతో కలిపేందుకు కొత్తూరులోని రైల్వే గేటు నుంచి ఒక లింకు రోడ్డును వేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అనుమతిని మంజూరు చేసింది. ఈ రోడ్డు నిర్మాణానికి 3,50,000 రూపాయలు వ్యయం అవుతుంది.

ఈ ఆలయం చాలా శతాబ్దాల నుంచి వున్నది. అన్ని మతాల అనుయాయులు ఇక్కడకు వచ్చి పూజలు చేస్తూ వుంటారు.

ఈ రోడ్డు బదున్నర మైళ్ళ పొడవు వుంటుంది. రోడ్డు నిర్మాణం పూర్తి అయిన తర్వాత హైదరాబాద్ నుంచి దర్గాషరీఫ్ వరకు బస్సులు నడవ బడతాయి.

# బాలికల హాస్టల్‌పై పెద్ద యెత్తున దాడి

## బుచ్చిరెడ్డిపాలెంలో సంఘటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నెల్లూరు, ఫిబ్రవరి 17— ఎన్నికల ప్రచారం సందర్భంగా గత రాత్రి బుచ్చిరెడ్డిపాలెంలో విజయలక్ష్మి గరల్స్ హాస్టల్‌పై సుమారు పది మంది దాడిచేసి దౌర్జన్యం జరిపారు.

హాస్టల్ బాలికలు కాంగ్రెసు ప్రచారం చేస్తున్నారని, అలా కాంగ్రెసును స్తుతిస్తూ పాటలు పాడరాదని, కాంగ్రెసు జెండాలు పట్టుకొనకూడదని దుండగులు ఆంక్షలు విధించారు.

వీరు హాస్టల్ మేనేజర్ శ్రీ జాకబ్‌ను బూతులు తిట్టి, కొట్టారని. కాంగ్రెసు ప్రచారాన్ని మానకుంటే హాస్టల్‌ను పెట్రోల్ పోసి తగలబెడతామని బెదిరించారని తెలుస్తున్నది. ఇరుగు పొరుగువారు వచ్చి వారిని సర్ది పంపివేశారట.

దుండగులకు ఆ నియోజకవర్గంలో పోటీ చేస్తున్న ఒక ఇండిపెండెంటు అభ్యర్థి వారు ద్రవిడుల నాయకత్వం వహించినట్టు చెబుతున్నారు.

అర్ధరాత్రి 12 గంటలకు ఆ మేనేజరు, ఆయన భార్య నెల్లూరువచ్చి డిప్యూటీపోలీసు సూపరింటెండెంటుకు ఈ విషయాలను రిపోర్టు చేశారు. దర్యాప్తు జరుగుతున్నది.

# ప్రధానికి శ్రీమతి మధులిమాయేతంతి

## మాంఫీర్, ఫిబ్రవరి 17— మొన్న తన భర్తపై జరిగిన హత్యాప్రయత్నం ముందుగా రూపొందించిన పథకం ప్రకారం జరిగినట్టు ఆరోపిస్తూ శ్రీ మధులిమాయే సలీమణి ప్రధానికి, రాష్ట్రపతికి తంతివార్త పంపారు.

తన భర్తపై జరిగిన హత్యా ప్రయత్నంలో, ఒక కేంద్రమంత్రి లాలూచీ వున్నట్టు ఆమె ఆరోపించారు.

# 15 రోజులలో 15 అగ్నిప్రమాదాలు

## సంధ్యాల పట్టణం ప్రాంతంలో

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

సంధ్యాల, ఫిబ్రవరి 17— ఈ ప్రాంతంలో ప్రతిరోజు ఎక్కడోఒకచోట అగ్నిప్రమాదం సంభవిస్తూనే వున్నది. దవిడికారణాలు అగమ్యగోచరంగా వున్నాయి. పక్షం రోజులలో పది చోట్ల అగ్నిప్రమాదాలు జరిగాయి.

రెండవ తేదీన లింగాపురంలో జరిగిన అగ్నిప్రమాదంలో నాలుగు వాములు దగ్ధమయాయి, నష్టం ఎనిమిది వందల రూపాయలు, అదేరోజున కుదెళ్ళలో పది వాములు పరుకురామప్రతి అయాయి. నష్టం 13 వేల రెండు వందల రూపాయలు. మూడవ తేదీన పాణ్యంలో గడ్డివాము కాలిపోగా రెండు వందల రూపాయల నష్టం వాటిల్లినది. అదే రోజున ఎ. కోటపాడులో రెండు గడ్డివాములు తగులబడిపోగా రెండు వేల అయిదు వందల రూపాయల మేరకు నష్టం సంభవించినది. ఐదవతేదీ రోజున ఆదే గ్రామంలో మరల సంభవించిన అగ్నిప్రమాదంలో రెండు వాములుదగ్ధమయాయి. నష్టం రెండు వేల రూపాయలు.

నాలుగవతేదీన సంధ్యాల సత్యనారాయణ ఆయిల్ మిల్లులో కలిగిన అగ్నిప్రమాదం వల్ల రెండు వందల రూపాయల నష్టం కలిగినది. మరునాడు కోటాలాకాలోని రామకృష్ణపురంలో జరిగిన ఘోరమైన అగ్ని ప్రమాదంలో 24 గుడిసెలు, రెండు మిద్దెలు, 11 గడ్డివాములు, 60 పుట్ల ధాన్యం, కొంత సామాను, నాలుగు వందల రూపాయల నగదు, ఒక చేక అగ్నికి ఆహుతాయాయి. 95 వేల మూడు వందల రూపాయల మేరకు నష్టం వాటిల్లింది. ఆరవ తేదీన సంధ్యాల రోజాతుంట ప్రాంతంలో గుడిసె కాలిపోగా వెయ్యి రూపాయల నష్టం కలిగినది.

ఎనిమిదవ తేదీన పుల్లిచెర్ల బొల్లవరంలో అగ్ని ప్రమాదంవలన నాలుగు వాములు భస్మీపటలమయాయి. 15 వందల రూపాయల నష్టం. అదే రోజున వెలుగోడులో సంభవించిన అగ్నిప్రమాదంలో పీడుమిద్దెలు, కొంత కర్రసామాను, రేడియో, గడ్డివాము, 15 బస్తాల పట్టు, బ్రైరె దగ్ధమయాయి. నష్టం పదివేల అయిదువందల రూపాయలు. అ మరునాడు వాపిరేవులలో జరిగిన అగ్ని ప్రమాదంలో తొమ్మిది గడ్డివాములు దగ్ధమయాయి. నష్టం, రెండు వేల ఆరు వందల రూపాయలు. అదేరోజు సంధ్యాల చౌడాపట్నంలో గుడిసె కాలిపోయినది. అదే రోజున ఆళ్ళగడ్డ తాలూకాలోని బృందావనపురంలో సంభవించిన అగ్నిప్రమాదంలో ఎనిమిది మిద్దెలు, మూడు గడ్

# దక్షిణ వియత్నాంలో భీషణ సంగ్రామం

## ఒక్కరోజులో 136 అమెరికన్ హెలికాప్టర్లు కూల్చివేత : 533 మంది గెరిల్లాల మృతి

సైగాన్, ఫిబ్రవరి 17—

మొన్న దక్షిణ వియత్నాంలో జరిగిన పోరాటంలో 13 అమెరికన్ హెలికాప్టర్లను వియత్కాంగ్ గెరిల్లాలు కూల్చివేశారని. భూమిమీద వివిధ ప్రాంతాలలో జరిగిన పోరాటంలో అమెరికా, దాని మిత్రరాజ్యాలు మొత్తం 533 మంది గెరిల్లాలను నిహతులను చేసినట్టు సైనిక వర్గాలవారు చెప్పారు

మొన్న జరిగిన ఒక్క పోరాటంలోనే 10 హెలికాప్టర్లను అమెరికా నష్టపోయినట్టు తెలుస్తున్నది.

అయితే అమెరికా, కొరియా, దక్షిణ వియత్నాం సైనికులు భూమిమీద జరిగిన పోరాటంలో తాము అత్యద్భుత విజయాలను సాధించినట్టు, మొత్తం 533మంది గెరిల్లాలను నిహతులను చేసినట్టు పేర్కొన్నారు.

మెకాంగ్ డెల్టాలో జరిగిన ఒక భీషణ పోరాటంలో 255 మంది గెరిల్లాలు నిహతులైనట్టు దక్షిణ వియత్నాం సైనికులు చెప్పారు.

### కంబోడియా సరిహద్దులో హానోయ్ సైనికుల దాడి

సైగాన్, ఫిబ్రవరి 17— దక్షిణ వియత్నాం పర్వత ప్రాంతాలలో కంబోడియా సరిహద్దు వెంబడి జరుగుతున్న అమెరికన్ సైనిక బలాలపై ఉత్తర వియత్నాం సైనికులు పెద్ద యెత్తున దాడి జరిపినట్టు తెలుస్తున్నది.

అమెరికా సేనలకు ఒకమైత్రి సన్నాలు సంభవించినట్టు సైగాన్‌లో అధికారులు ప్రకటించారు.

### పర్యవేక్షక సంఘానికి సైగాన్ నిరసన

ఉగాది యుద్ధ విరమణ కాలంలో వియత్కాంగ్ గెరిల్లాలు 390 సార్లు యుద్ధవిరమణను ఉల్లంఘించినట్టు అంతర్జాతీయ పర్యవేక్షక సంఘానికి సైగాన్ ఫిర్యాదు చేసింది.

### 92 మంది హానోయ్ సైనికుల మృతి

ఈ పోరాటంలో 92 మంది ఉత్తర వియత్నాం సైనికులు మృతి చెందినట్టు అమెరికా సైనికాధికారులు ప్రకటించారు.

### అమెరికాకు ప్రపంచ క్రైస్తవ మండలి విజ్ఞప్తి

లండన్, ఫిబ్రవరి 17— వియత్నాం సమస్య పరిష్కారానికి అర్థవంతమైన చర్చలు జరగడానికి తోడ్పడే నిమిత్తం ఉత్తరవియత్నాంపై విమానదాడులను నిలిపివేయవలసిందిగా ప్రపంచ క్రైస్తవమండలి నిన్న అమెరికాకు విజ్ఞప్తిచేసింది.

### హానోయ్ సృష్టీకరణ

ఉత్తర వియత్నాంపై విమానదాడులను నిలిపివేయని పక్షంలో అమెరికాతో శాంతి చర్చలను తాము అంగీకరించజాలమని ఉత్తర వియత్నాం నిన్న స్పష్టంచేసింది. ఉత్తర వియత్నాం, అమెరికాల మధ్య రహస్య చర్చలు జరుగుతున్నవన్న వదంతులను కూడా హానోయ్ ఖండించింది.

### అమెరికా ప్రకటన

వియత్నాం సమస్యపై నిర్నిబంధంగా చర్చలు జరపగలమని అమెరికా ముందు ప్రకటించి, ఆ తర్వాత ఆ విధానాన్ని మార్చుకున్నదని హానోయ్ చేసిన ఆరోపణలను వాషింగ్టన్‌లో అధికార ప్రతినిధి నిన్న ఖండించారు.

### దక్షిణ కొరియా ప్రధాని వ్యాఖ్య

వియత్నాంలో శాంతిసాధనకు ఉత్తర వియత్నాంపై అమెరికా నిర్నిబంధంగా విమానదాడులను నిలిపివేయడం అవసరమని తాను భావించడం లేదని దక్షిణ కొరియా ప్రధాని చుంగ్ లీక్వాన్ నిన్న సైగాన్‌లో చెప్పారు.

ఆయన ప్రస్తుతం దక్షిణ వియత్నాంలో పర్యటిస్తున్నారు.

# విమాన ప్రమాదంలో 22 మంది మృతి

### ఇండోనేసియాలో దుస్సంఘటన

జకర్తా, ఫిబ్రవరి 17—ఉత్తర సెలెబస్‌లోని మెనాడోలో వున్న ఇండోనేసియా విమానం ఒకటి దిగిన కొద్ది నిమిషాలలో అగ్నిప్రమాదం సంభవించిన ఫలితంగా 22 మంది ప్రయాణీకులు ఆ మంటలలో పరలోకానికి చేరినట్టు గరుడ్ వైమానిక సంస్థ ప్రతినిధి చెప్పారు.

ఆ విమానంలో సిబ్బందితోసహా మొత్తం 34 మంది వున్నారు. సిబ్బంది 3గురు ప్రయాణీకులు సురక్షితంగా బయటపడినారు.

ఈ విమానం బుధవారంనాడు జకర్తా నుంచి బయలుదేరినదని రాత్రాపరణం సరిగా లేనందువల్ల సురబాయాలో దిగవలసి వచ్చిన పని గరుడ్ కార్యాలయం పేర్కొన్నది. మంచి వాతావరణంలోనే నున్న ఆవిమానం మెషాతో విమానాశ్రయంలో దిగినదని కొద్ది నిమిషాల తర్వాత ఈ అగ్నిప్రమాదం జరిగినదని ఆ వైమానిక సంస్థ ప్రతినిధి తెలియచేశారు.

# నాగదుండగుల నుంచి బ్యాలెట్ పెట్టెల స్వాధీనం

ఇంఫాల్, ఫిబ్రవరి 17. మొన్న ఉఖ్రుల్ సబ్ డివిజన్‌నుంచి ఇక్కడకు తీసుకువస్తుండగా నాగ దుండగులు అపహరించిన బ్యాలెట్ పెట్టెలను పోలీసులు నిన్న తిరిగి స్వాధీనపరచుకున్నట్టు అధికారికంగా తెలుస్తున్నది.

మొన్న పోలింగ్ ఆఫీసర్లు జీపులో ఈ పెట్టెలు తెస్తుండగా నాగదుండగులు ఆ ఆఫీసర్లను జీపునుంచి క్రిందికి బలవంతంగా దింపివేసి జీపు తీసుకుపోయారు.

నిన్న పోలీసులు ఆ జీపును, పెట్టెలను స్వాధీనపరచుకున్నారు.

మద్రాసు పరిశ్రమల మంత్రి శ్రీ ఆర్. వెంకటాచారి ఫిబ్రవరి 16వ తేదీన హుజూరాబాద్‌కు వస్తున్నారు. త్వరలోనే పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి పరచగలమని ప్రకటించారు.

ఇండియా, అమెరికాల దుర్య శాస్త్రవేత్తలు. ఇండియన్ పర్యటనకు అవకాశం కల్పించే ఒప్పందంపై విజ్ఞానశాస్త్ర, పారిశ్రామిక పరిశోధనా మండలి రైరెక్టర్-జనరల్ డాక్టర్ ఆత్మారామ్ (ఎడమప్రక్క), అమెరికా రాయబారి చెస్టర్ బౌల్స్ ఢిల్లీలో సంతకాలు చేస్తున్నారు

# కృష్ణమీనన్‌కు బ్రిటిషు ప్రముఖుల శుభాకాంక్షలు

బొంబాయి, ఫిబ్రవరి 17— ఈ శాస్త్ర బొంబాయి నియోజకవర్గం నుంచి లోకసభకు పోటీచేస్తున్న శ్రీ వి. కె. కృష్ణ మీనన్‌కు విజయం లభించాలని గ్రేట్ బ్రిటిషు కామన్స్ సభకు చెందిన రెండుమ్మడి మంది సభ్యులు ఆయనకొక లేఖ వ్రాశారు.

ఈ లేఖపై దిగువ వారు సంతకాలు చేశారు.

ఇండియా లీగ్ ప్రధాన కార్యదర్శి జూలియస్ సిల్వర్‌మన్ (ఈ సంస్థకు కృష్ణ మీనన్ వ్యవస్థాపకుడు). కె. జులియాన్స్, ఫ్రెడెరిక్ బ్యాగ్స్, మైకేల్ ఫుట్ (ట్రిబ్యూన్ పత్రిక ఎడిటర్) డాన్ హారిస్, టామ్ డ్రిబెర్, నిడ్నీ సిల్వర్‌మన్, ఎస్. ఓ. డేవిస్ లెక్ మాల్కం, కె. మాక్ మిలన్.

వారు కృష్ణమీనన్‌కు వ్రాసిన లేఖ పూర్తి పాఠమిది.

"ప్రియమైన కృష్ణమీనన్ —

ఇప్పుడు కామన్స్ సభలోవున్న మీ పాత మిత్రులము. సహచరులము మీకు మా వ్యక్తిగత శుభకాంక్షలు తెలుపుచున్నాము. భారతదేశ స్వాతంత్ర్యం కోసం మీ నాయకత్వం క్రింద ఈ దేశంలో జరిగిన పోరాటం ఇంకా మా స్మృతి పథంలోనే మెలగుతున్నది.

"ఇండియాలో ఇప్పుడు జరుగుతున్న జనరల్ ఎన్నికలలో మీరు విజయం పొందాలని కోరుతూ మా శుభాకాంక్షలు అందచేస్తున్నాము.

"ముందుగెళ్తే జవహర్ లాల్ నెహ్రూ మార్గాన్ని అనుసరించగలరని. ఆయన పూర్తి చేయకుండా విడిచి వెళ్లిన పనిని పూర్తి చేయడానికి తోడ్పడగలరని మాకు పూర్తి విశ్వాసం వున్నది."

# ఢిల్లీలో కాంగ్రెసు, ఎస్.ఎస్.పి వర్గాల మధ్య సంఘర్షణ

## పోలీసులతో సహా 25 వందికి గాయాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17—

చాందినీచౌక్ నియోజకవర్గంనుంచి లోకసభకు పోటీచేస్తున్న ఇద్దరు అభ్యర్థుల తరపు కార్యకర్తలమధ్య నిన్న సాయంత్రం జరిగిన సంఘర్షణలో 25 మంది గాయపడ్డారు.

గాయపడిన వారిలో కొందరు పోలీసులు మహిళలు కూడా వున్నారు.

అభ్యర్థులిద్దరూ ఒకటికి దగ్గరగా మరొకరు బహిరంగ సభలు నిర్వహించుకుంటున్న సమయంలో ఈ సంఘర్షణ జరిగింది.

గుంపును చెదరగొట్టడానికి పోలీసులు లాఠీ చార్జి చేయవలసివచ్చింది.

ఈ సందర్భంలో పోలీసులు 40మందిని అరెస్టుచేశారు. అరెస్టయినవారిలో ఈ నియోజకవర్గంనుంచి లోకసభకు ఎస్. ఎస్. పి. అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీ సన్యాల్‌దాస్ కూడా వున్నారు.

ఈ సంఘటనను గురించి పోలీసు సూపరింటెండెంటు వివరిస్తూ, శ్రీ సన్యాల్‌దాస్ ప్రసంగించిన సభలో వున్న వ్యక్తులు కొందరు ఢిల్లీ ప్రదేశ్ కాంగ్రెసు ఏర్పాటు చేసిన సభపై ఇటుకలు, రాళ్ళు విసిరారన్నారు.

ఈ నియోజకవర్గం నుంచి కాంగ్రెసు అభ్యర్థిగా పోటీచేస్తున్న రైల్వే ఉపమంత్రి శ్రీ జగ్జీవన్‌రామ్‌ను బలపరచడానికై కాంగ్రెసు సభ ఏర్పాటైనది.

కాంగ్రెసువారు తమ సభను నిలిపివేయకపోతే తాను వారిని ఈ ప్రాంతంనుంచి గెంటివేయగలనని సన్యాల్ దాస్ చెప్పారని. కాంగ్రెసు వారిని ఇక్కడనుంచి పంపివేయండని కూడా తని అనుచరులతో చెప్పారని పోలీసులద్వారా తెలుస్తున్నది

కాగా ఈ సంఘటనపై ఎస్. ఎస్ పి., అతివాద కమ్యూనిస్టులు ప్రకటనలు చేస్తూ పోలీసులు పిరికితనం రహితంగా లాఠీచార్జి జరిపినట్టు ఆరోపించారు.

శ్రీలు-పిల్లలతో సహా నూరుమంది పైగా గాయపడినట్టు కూడా వారు పేర్కొన్నారు.

పోలీసుల లాఠీదాడికి గురైన ఏడేళ్ళ నున్నట్టు బాగ్దాద్ వార్త.

బాలిక ఆసుపత్రిలో మరణించినదని కూడా ఎస్. ఎస్. పి. తెలిపింది.

కాని పోలీసు సూపరింటెండెంటు ఈ ఆరోపణను నిరాకరిస్తూ, ఆ దాడికి నడుపుపై చిన్న గాయం తగిలినదని, ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నదని. తదయానికి వాయం తగ్గగలదనిలన్నారు.

# దక్షిణాఫ్రికాతో ట్రేడింగ్ వాణిజ్యం

## 1960 తర్వాత రెండుకోట్ల పౌనుల మేరకు జరిగినట్టు వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17— దక్షిణాఫ్రికాతో తన ఆర్థిక, వాణిజ్య సంబంధాలను రద్దు చేసుకుంటున్నట్టు 1960లో చైనా ప్రకటించినప్పటి నుంచి రెండుదేశాలమధ్య వాణిజ్యం రెండుకోట్ల పౌనుల మేరకు జరిగినట్టు "టైమ్స్ ఆఫ్ కాంగో" పత్రిక వెల్లడించింది.

ఈ వాణిజ్యం సహారాకు దక్షిణంగా వున్న మిగతా ఆఫ్రికన్ దేశాలతో చైనా వాణిజ్యంకంటె ఎక్కువని ఆ పత్రిక వెల్లడించింది.

ఆఫ్రికన్ దేశాలు దక్షిణాఫ్రికాతో వాణిజ్యాన్ని నిలిపివేయగా చైనా ప్రభుత్వం దక్షిణాఫ్రికాతో వాణిజ్యాన్ని పెంపొందించుకొన్నదని కూడా ఆ పత్రిక వెల్లడించింది.

ఇరాక్ విదేశాంగ మంత్రి డాక్టర్ అద్నాన్ పాషాడి ఫిబ్రవరి 2 నుంచి అయిదు రోజులపాటు పాకిస్తాన్‌లో పర్యటన జరపనున్నట్టు బాగ్దాద్ వార్త.

# తమ వారిని రోజల్లా పస్తులుంచి వోటింగ్‌లో నిమగ్నులైన స్త్రీలు

రాయపూరు, ఫిబ్రవరి 17— దంతాం విధానసభ నియోజకవర్గంలో వున్న షాతి అనే గ్రామంలో నిన్న పోలింగ్ జరిగింది. ఆడ వోటర్లు చాల ఉత్సాహంగా వోటింగ్‌లో పాల్గొన్నారు. వారు ఎన్నికలలో నిమగ్నులై వున్నందువల్ల గ్రామప్రజలలో చాలమంది నిన్న తిండి లేకుండానే వుండిపోవలసి వచ్చింది.

ఆడ వోటర్లు తెల్లవారుజామునే పోలింగ్ కేంద్రాలవద్ద గుమికూడారు. పోలింగ్ సాయంత్రం 7-30 గంటలవరకు కొనసాగింది.

స్త్రీలు తమ వోట్లను వేయడమే కాకుండా ఇతర వోటర్లను కూడా సమీకరించారు. వారు నిర్భీరాపంగా కృషి చేయవలసి వచ్చినందున వంట చేయలేకపోయారు. అందుచేత నిన్నటి రోజున వారి కుటుంబాలు భోజనాలు చేయలేదు.

### వృద్ధ దంపతుల వోట్లు

భోపాల్, ఫిబ్రవరి 17— భైరాఘర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని బల్‌దల్‌ఘాడు పోలింగ్ స్టేషన్‌లో నిన్న వృద్ధ దంపతులిద్దరు వోటు చేశారు. వారిలో భర్త వయస్సు 102 సంవత్సరాలు. భార్య వయస్సు 97 సంవత్సరాలు.

రాయ్‌పూరు జిల్లా రాజిం అసెంబ్లీ నియోజకవర్గంలోని సోప్రా పోలింగ్ స్టేషన్‌లో అంధులు, ఇతర అంగవిహీనులైన వోటర్లు పదునాలుగు మంది దాకా వోటు చేశారు.

# 11మంది మిజో విద్రోహుల వధ

### బజల్ సమీప ప్రదేశంలో భద్రతా దళాల చర్య

షిల్లాంగ్, ఫిబ్రవరి 17—మిజోకొండల జిల్లా ముఖ్యపట్టణమైన బజల్‌కు 30మైళ్ళ దూరంలోవున్న ఒకప్రదేశంలో మిజో తిరుగుబాటు దారులు భద్రతా దళాలవారితో తలపడ్డారని. ఈ సంఘర్షణలో 11మంది మిజో విద్రోహులను భద్రతా దళాలవారు వధించారని అధికారికంగా ఇక్కడకు వార్తలు అందాయి.

ఈ ప్రాంతాలలో గస్తీకాస్తున్న భద్రతా దళాల వారికి మిజో విద్రోహులశిబిరం ఒకటి కనబడగా ఆ శిబిరంపై దాడి చేశారు. మిజో తిరుగుబాటుదార్లు కాల్పులకు జరిపారు. ఈ సంఘర్షణ 1గం నిప్పుషాలనేపు జరిగింది.

### మిజోల విద్రోహచర్యల తీవ్రత

మిజో తిరుగుబాటు దారులు తమ విద్రోహ చర్యలను తీవ్రంచేశారు. 10, 11 తేదీలలో లంగ్లేపద్ద మిజో విద్రోహులు, భద్రతాదళాల వారితో రెండుసార్లు సంఘర్షణకు దిగారు.

రెండవసారి జరిగిన సంఘర్షణలో జనష్టం సంభవించినట్టు తెలిసింది కాని, పూర్తి వివరాలు తెలియలేదు.

బజల్‌లో మిజో నాయకుడు శ్రీ జకుహా ఇంటిని మిజో తిరుగుబాటుదారులు 10 వ తేదీన తగులబెట్టారు. ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగస్థులైన మిజోలను మిజో విద్రోహులు ఎత్తుకుపోయారు.

దక్షిణ ప్రాంతాలలోని అటవీ ప్రదేశాలలో గస్తీ చర్యలు జరుపుతున్న అస్సాం రైఫిల్స్ దళాలవారికి ఒక గుప్తప్రదేశంలో దాచిన వెయ్యి మణుగుల ధాన్యం దొరికింది.

### విజయవాడలో పేటకు కేంద్ర మంత్రిచే నామకరణం

విజయవాడ, ఫిబ్రవరి 17—కేంద్ర మంత్రి డాక్టరు కె.ఎల్. రావు 14వ తేదీన స్థానిక మొగల్‌రాజపురం రోడ్డు ప్రక్కన దాదాపు నివసిస్తున్న పేదల కోర్కెల మేరకు అక్కడ జెండా ఆవిష్కరించి ఆ ప్రదేశానికి "లక్ష్మీపురం" అని నామకరణం చేశారు.

# గోవధను నిషేధించకపోతే తిరిగిదీక్ష

### శంకరాచార్య ప్రకటన

బొంబాయి, ఫిబ్రవరి 17-గోవధ నిషేధం సమస్యను త్వరితగతిని పరిష్కరించని పక్షంలో తాను తిరిగి నిరసనదీక్ష జరపాలనని పూరీశంకరాచార్య నిన్న ఇక్కడ స్పష్టం చేశారు.

శంకరాచార్య ఒక పత్రికా గోష్ఠిలో ప్రసంగిస్తూ ఈ సమస్యపై కాంగ్రెసు పార్టీ పై భారీ సహాయకారిగా లేదని అన్నారు. అందువల్ల తాము పరిస్థితిని జాగరూకతతో గమనిస్తున్నానని, ఈ సమస్యను త్వరితగతిని పరిష్కరించని పక్షంలో తిరిగి నిరశన దీక్ష జరపగలనని శంకరాచార్య చెప్పారు.

కాంగ్రెసు పార్టీకి పార్లమెంటులో అత్యధిక మెజారిటీ కలదని, కాంగ్రెసుపార్టీ కోరిన పక్షంలో ఒక్కక్షణంలో ఈ సమస్యను పరిష్కరించి వుండేదని శంకరాచార్య అన్నారు.

గోవధ నిషేధంకోసం అందరు ఎన్నికల ప్రచారానికి ఉద్దేశించినట్టిదన్న ఆరోపణను శంకరాచార్య త్రోసిపుచ్చారు.

ఈ అందోళనను ఎన్నికలకోసం వినియోగించాలని తాను భావించివున్న పక్షంలో కాంగ్రెసు పెక్కుచిక్కులకు గురికావలసి వుండేదని శంకరాచార్య తెలియజేశారు.

### కలకత్తాలో ఒకనికి కత్తిపోటు

కలకత్తా, ఫిబ్రవరి 17— ఎన్నికలలో పోటీచేస్తున్న ఇద్దరు అభ్యర్థులు కార్యకర్తల మధ్య నిన్న సెంట్రల్ కలకత్తాలోని జర్గంకో ప్రాంతంలో సంఘర్షణ జరిగింది.

ఈ సంఘర్షణలో ఒకనికి కత్తిపోట్లు తగిలాయి.

ఈ సందర్భంలో పోలీసులు ఇద్దరిని అరెస్టుచేశారు.

గాయపడిన వ్యక్తిని ఆసుపత్రిలో చేర్చారు.

నెల్లూరు, ఫిబ్రవరి 17— నెల్లూరుజిల్లాకు చెందిన కావలి, కందుకూరు, కనిగిరి, పొదిలి, దర్శి, ఉదయగిరి, కొండపి నియోజకవర్గాలలో మొన్న ఓటింగ్ ప్రశాంతంగా జరిగినట్టు తెలియవచ్చింది.

# ప్రపంచంలో కెల్లా పెద్దగ్రామంలో పోలింగ్ వింతలు

బార్మెర్, ఫిబ్రవరి 17—ప్రపంచ ప్రజాస్వామ్య దేశాలన్నింటి కంటె ఇండియా పెద్దది. అలాగే రాజస్థాన్‌లోని ఒక గ్రామం ప్రపంచంలో కెల్లా పెద్దది. దానిలో మొన్న పోలింగ్ జరిగింది.

ఈ గ్రామం పేరు సూంద్రా. ఇది పాకిస్తాన్ సరిహద్దులో కలదు. దీని ఆయకట్టు మూడు లక్షల ఎకరాలదైగా కలదు. ఇది ప్రపంచంలో కెల్లా పెద్ద గ్రామమని అధికారపు రికార్డులు అభివర్ణిస్తున్నాయి.

ఈ గ్రామంలోని ప్రజలు ఎన్నికల పట్ల ఉత్సాహాన్ని ప్రదర్శించ లేదు. అక్కడ మొత్తం 301 మంది వోటర్లు వుంటే 87 మంది మాత్రమే వోటు చేశారు.

రాజస్థాన్‌లోని ఇతర చోట్ల స్త్రీలు అధిక సంఖ్యలో పోలింగ్‌లో పాల్గొనగా ఈ గ్రామంలో ఒక్కరు కూడా ఓటు చేయలేదు.

# రాష్ట్రపతి రాధాకృష్ణన్

### ఓటుహక్కు వినియోగించుకోనవేదని వార్త

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17 — రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ఈ జనరల్ ఎన్నికలలో తన ఓటు హక్కును వినియోగించుకోనలేదు.

దక్షిణ మద్రాసు ఓటర్లజాబితాలో ఆయన పేరు వున్నది. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఆయన తన హక్కును వినియోగించుకోనవచ్చు. కాని ఆయన అలా చేయలేదు

కడచిన జనరల్ ఎన్నికలలోకూడా రాష్ట్రపతి తన ఓటు హక్కును వినియోగించుకోనలేదని తెలుస్తున్నది.

### కాంగ్రెసు నుంచి శ్రీ కేశవరెడ్డి సస్పెన్షన్

హైదరాబాద్, ఫిబ్రవరి 17— కరీంనగర్ జిల్లాలో ఎన్నికల సందర్భంగా కాంగ్రెసుకు వ్యతిరేక ప్రచారం సాగించినందుకు రాజ్యసభ సభ్యులు శ్రీ ఎం. సి. కేశవరెడ్డిని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీ నిన్న పార్టీ నుంచి సస్పెండ్ చేసింది.

కరీంనగర్ జిల్లాలోని గోపాలపురంకు చెందిన శ్రీ డి. వెంకట్రావుకూడా ప్రదేశ్ కాంగ్రెసు సస్పెండు చేసింది.

(1వ పేజీ తరువాయి)

వర్గంలో నేడు రెండవ దఫా పోలింగ్ జరుగుతున్నది.

### బీహార్‌లో ప్రశాంతంగా పోలింగ్

బీహార్ రాష్ట్రంలో 79 అసెంబ్లీ స్థానాలలోను, 44 లోకసభ స్థానాలలో పాక్షికంగాను నేడు పోలింగ్ జరుగుతున్నది.

పోలింగ్ ప్రశాంతంగా జరుగుతున్నట్టు మధ్యాహ్నానికి వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన వార్తలు తెలియచేస్తున్నవి.

ముజఫర్‌పూర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని 82 పోలింగ్ కేంద్రాలలోను పోలింగ్ ప్రారంభం కావడానికి చాలా ముందుగానే ఓటర్లు బారులుదీరి నిలబడ్డారు.


పంచాయతీ సమితి పెదబయలు

## టెండరు నోటీసు

ఈ దిగువ సుదుహరించిన పేర్లుతాతి గ్రౌరెలు, కోళ్ళు, బాతులు సప్లయి చేయుటకు స్పెషల్ గ్రేడు డ్రాఫ్ట్ డెవలప్‌మెంటు ఆఫీసరు గారిచే సీలు వేయబడిన టెండర్లు తేది 4-3-1967 న సాయంకాలము 3 గంటల మరకు కోరబడుచున్నవి. టెండర్లు అదేరోజు సాయంకాలము 4-00 గంటలకు పై అధికారిచే మతం గ్రామములోనున్న సమితి కార్యాలయములో తెరువబడును. ప్రతి టెండరుదారుడు డిపాజిట్టు రూ॥ 375-00 లు పాడేరు సబ్ ట్రేజరీలో సమితి పండునకు జమకట్టి, సదరు చలానాను టెండరు దరఖాస్తుతో పాటు జతపర్చి పంపవలెను. టెండరు దరఖాస్తు నిర్ణీత ఫారములో నుండవలెను. టెండరు ఫారము, టెండరు షరతులు, సమితి కార్యాలయము పనిచేయు దినములలో రూ॥ 2-00 లు చెల్లించి పొందవలెను. ఇతర వివరములు సమితి కార్యాలయములో తెలుసుకొనవచ్చును. టెండరు అంగీకరించబడిన టెండరుదారుడు, కావలసిన మేలుజాతి గ్రౌరెలు, కోళ్ళు, బాతులను స్పెషల్ గ్రేడు డ్రాఫ్ట్ డెవలప్‌మెంటు ఆఫీసరు గారు నిర్ణయించిన కాలపరిమితిలో ఎప్పుడెప్పుడు పేమెంటు కావలయునో, వాటిని మతం గ్రామములో నున్న సమితి కార్యాలయమునకు తీసుకొనివచ్చి అందజేయవలెను. సదరు గ్రౌరెలు, కోళ్ళు, బాతులు సంతృప్తికరముగా లేనిచో, వాటిని పూర్తిగా నిరాకరించుటకు పై అధికారి అధికారము కలిగియున్నారు.

వచ్చిన టెండర్లలో కొన్నింటిని గాని, లేక అన్నింటినిగాని ఏ కారణముచూపకయే నిరాకరించుటకు స్పెషల్ గేడు డ్రాఫ్టు డెవలప్‌మెంటు ఆఫీసరుగారు పూర్తి అధికారము కలిగియున్నారు.

1. నెలూరు జాతి గ్రౌరెలు : ( పమాణము 100 )
2. వైట్‌లెగ్ హార్నస్ మరియు రోడ్ ఐలాండ్ రెడ్ కోళ్ళు:(పమాణము 200)
3. కాకి రేంజిలర్ బాతులు మరియు ఇండియన్ రన్నర్స్ బాతులు:(పమాణము200)

(సం) జె. వి. సరిశిఁహం,
స్పెషల్ గ్రేడు డ్రాఫ్ట్ డెవలప్‌మెంటు ఆఫీసర్.

## వర్గీకృత ప్రకటన

### వేలం నోటీసు

రేపల్లె మునిసిపాలిటీ

రేపల్లె మునిసిపాలిటీకి చెందిన, శ్రీస్వామి సీతారాం మునిసిపల్ మార్కెటు, ఇంతు విభాగాలలో పిజు వసూలుచేసుకొనే హక్కు, మార్కెటు ముందుగల కొట్ల బయిటి జర్కా బంతాను వాడుకొనే హక్కునన్ను 1967-68 సంవత్సరమునకు గాను, తి. 4-3-67 శనివారం సాయంత్రం 2 గంటలనుండి మునిసిపల్ కార్యదర్శిగారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచేగాని బహిరంగముగా వేలం వేయబడును. వేలము పాటలు 16-2-67 తేదీ గల గుంటూరుజిల్లా అధికారిక గజెట్‌లో ప్రకటించిన నిబంధనల ననుసరించి జరుగును. నిబంధనావళి ఎవరికి కావలసినవారు ఆఫీసు పనిచేయు వేళలలో ఎప్పుడైనను రు. 1/- రుసుము చెల్లించి పొందవచ్చును.

(సం) కె. హనుమంతరావు,
తి. 14-2-67. కార్యనిర్వాహక అధికారి.





మనలో మాటగా

## ఇప్పుడు నేను ఎంతో సుఖంగా వున్నాను

ఇది చిన్న చాలా మంచిమైన ప్రకటన. తల్లిమ్మాయి, భగవంతుని కృప నీయందు పరిపూర్ణంగా వుంది. లేడీ డాక్టరు చాలా సమర్థవంతురాలు. నిన్ను యెంతో ప్రేమతో చూచింది.

నాకు నీ వయస్సు వున్నప్పుడు మా అక్క ప్రసవంలో మరణించింది. ఆ కేసు మంత్రసానిచెయ్యి జారిపోయింది. మేము వుండిన వూరికి 15 మైళ్ళ లోపల ఎక్కడా ఆసుపత్రి లేదు, ఆ రోజుల్లో. లేడీ డాక్టర్ని తీసుకొనివెళ్ళడానికి సమయం వెచ్చినాము. అప్పటికే కాలం మించిపోయింది. ఆ లేడీ డాక్టరుకు కాదు కూడా తెలుసు. అయితే ఏం లాభం! ఆ పల్లెకు కాదు రాలేకపోయింది. మేమంతా చాల దురదృష్టవంతులం.

ఆదే సంవత్సరం, 1944లో అనుకొంటాను, ఇంకా అనేక దుర్ఘటనలు వచ్చాయి. నా చేనుమామ తిడ్డబా మలేరియాకు గురియై కాలం జేశారు. వాళ్ళలో ఉమ నాయన ఒకరు. మా పెద్దనాయన కొడుకు ఆరుణకుమార్ కుటుంబానికంతా మహాచికం సోకింది. ఇది గోధుమట్టుపై రోకటిపోటు అయింది. దేవునికి ఎన్నో మొక్కులు చెల్లిస్తామని మ్రొక్కుకొన్నారు. అయితే ఏం లాభం! వాళ్ళంతా మహాచికం దెబ్బకు లాగా చనిపోయారు. అయన చిన్నకూతురు రేణుక రెండు నెలలు పోయాయి.

ఇప్పుడు అలాంటి బాధలు ఏమీ వచ్చకూడదేమో. అంతా భగవంతుని దయ. అలాంటి మరణ వార్తలు ఎప్పుడో కాని వినం. అప్పుడు కాలాలు మారిపోయాయి.

ప్రణాళిక అంటే ప్రగతి

| | 1951 | 1965 |
|---|---|---|
| ఆసుపత్రులు | | |
| డిస్పెన్సరీలు | 8,600 | 15,000 |
| డాక్టర్లు | 56,000 | 103,000 |
| మెడికల్ కాలేజీలు | 29 | 81 |
| ఆయుః ప్రమాణం | 32 | 50 |

# "21 వేల ఓట్ల మెజారిటీతో మిమ్మ మేము గెలిపిస్తాము"

## మంత్రి ఎ. సి. కి ప్రజల వాగ్దానం

("ఆంధ్రజ్యోతి" విలేకరి) గూడూరు, ఫిబ్రవరి 17—

తమను 21 వేల ఓట్ల మెజారిటీతో గెలిపిస్తామని నియోజకవర్గం ఓటర్లు వాగ్దానాలు చేస్తున్నట్టు గత రాత్రి రాపూరులో జరిగిన బహిరంగ సభలో రాష్ట్ర మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి వెల్లడించారు.

మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి స్వంత నియోజకవర్గానికి చెందిన పుట్లూరు, కలువాయి, పొదలకూరు, వెంకటరెడ్డిపల్లి, రాజుపాలెం తదితర ప్రాంతాలను సందర్శించిన పిదప రాపూరులో జరిగిన ఈ బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ,గత ఎన్నికలలో 14 వేల ఓట్ల మెజారిటీతో తమను గెలిపించిన నియోజకవర్గం ప్రజలు ఈసారి దాని కి రెట్టింపు మెజారిటీని కూర్చిపెట్టడానికి సన్నద్ధులయారని, "ఓట్లు అడగడానికి పని కట్టుకొని మీదు రానక్కరలేదు. మీరు ఇతర జిల్లాలలో వెళ్ళి సహచరులు ఏజయానికి కృషి చేయండి. మిమ్మలిని మేము గెలిపిస్తాము" అంటున్నారని వివరించారు.

తమను ఓడించడానికి కొందరు పెద్దలు పని పెట్టుకొని ప్రచారం చేస్తున్నారని, కాని, "నేను గెలవడం తథ్యం,సత్యం. యదార్థం" అని శ్రీ సుబ్బారెడ్డి వక్కాణించారు.

ఓట్లు కొనడానికి తమ ప్రత్యర్థులు ప్రయత్నిస్తున్నారని శ్రీ సుబ్బారెడ్డి ఆరోపిస్తూ, ఓట్లకు అమ్ముడుపోవద్దని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ప్రత్యర్థులు బలవంతం చేబ్బు ఇస్తే దానినితీసుకొని ఓటు మాత్రం తమకు ఇవ్వమని ఆయన సూచించారు.

రాష్ట్రంలో కాంగ్రెసు ప్రభుత్వం సాధించిన విజయాలను శ్రీ సుబ్బారెడ్డి ప్రస్తావించి, ఒక్క రాపూరు నియోజకవర్గంలోనే విద్యుత్తు కి. మైనర్ ఇరిగేషన్ పథకాలకు రెండు కోట్లు ఖర్చు పెట్టినట్టు చెప్పారు. రాపూరు, గూడూరు, వెంకటగిరి, సూళ్ళూరుపేట ఆత్మకూరు తదితర మెట్ట తాలూకాలను సస్యశ్యామలం చేసే సోమశిల ప్రాజెక్టుకు రు 13 కోట్ల వ్యయంతో ఎస్టిమెట్లు పూర్తిచేశారని, ఆత్మకూరు. చేజర్లలో రెండు సబ్-డివిజన్లు కూడా పనిచేస్తున్నాయని. ఇందుకు తాము త్రీవ్రమైన కృషిసల్పామని ఆయన అన్నారు.

ఎప్పటివలెనే ఈసారి కూడా రాపూరు తాలూకా ప్రజలు తమ పక్కనేవుండి తనను ఆదరిస్తున్నట్టు విశ్వసిస్తున్నానని శ్రీ ఎ. సి. ప్రకటించారు.

సర్పంచ్ శ్రీ బత్తిన వెంకటరెడ్డి మంత్రికి స్వాగతం పలుకుతూ, ఆయన ప్రజాసేవలను సమీక్షించి, తిరిగి ఆయనకు విజయాన్ని సాధించడానికి ప్రజలు కృతనిశ్చయులయినట్టు తెలియచేశారు.

పంచాయతీ మాజీ ప్రెసిడెంటు శ్రీ ఏటూరు అంకిరెడ్డి సభకు అధ్యక్షత వహించారు.

రాపూరు నియోజకవర్గంలో ఎన్నికలు 21వ తేదీన జరుగుతాయి.

## "కాంగ్రెసు గెలవడం తథ్యం"

### విజయనగరం సభలో ముఖ్యమంత్రి ఉద్ఘాటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయనగరం, ఫిబ్రవరి 17— సుస్థిరమయిన ప్రభుత్వాన్ని ఏర్పరచేశక్తి దేశంలో ఒక్క కాంగ్రెసుకు తప్ప మరేపార్టీకిలేదని. ఈ కారణంచేత కాంగ్రెసు అభ్యర్థులకే ఓట్లు వేయాలని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఆదివారం రాత్రి ప్రకాశం పార్కులో జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ ఉద్ఘాటించారు.

శ్రీ భట్టం శ్రీరామమూర్తి సమర్థుడైన రాజకీయ చతురుడని, విజ్ఞాన వంతుడని చెబుతూ, అందుచేత ఆయనకే ఓట్లువేయవలసిందిగా ఓటర్లకు ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

ఈ ఎన్నికలలో కాంగ్రెసు గెలవడం తథ్యం అని ఆయన చెప్పారు.

సభకు శ్రీ వేదుల జగన్నాథరావు అధ్యక్షత వహించారు.

శ్రీ భట్టం శ్రీరామమూర్తికూడా సభలో ప్రసంగించారు.

15వ తేదీన పట్టణ కాంగ్రెసు సంఘం ఈ పట్టణంలో బ్రహ్మాండమైన ఊరేగింపు జరిపింది.

ఈ ఊరేగింపు రెండుమైళ్ళ పొడవున, ప్రజా సందోహాలతో, 20 జతల ఎద్దులతో, త్రివర్ణ పతాకాలతో సాగింది, పెద్దపులుల ఆకారాలు ధరించి నటకులు నాట్యం చేస్తూండగా, భరత నాట్యాలు జరుగుతూ వుండగా కుస్తీలు, మల్లయుద్ధాలు ప్రదర్శిస్తూండగా, సమాన పోలింగ్ కేంద్రం అమర్చిన బండి ముందు వెడుతుండగా, ఊరేగింపుకు అగ్రగాములై బ్యాండు దళంవారు సంగీతం ఆలపిస్తూండగా ఈ ఊరేగింపు బొంకుల దిబ్బనుంచి పట్టణ వీధుల గుండా సాగింది.

ఊరేగింపును ముందు, ఊరేగింపు ముగిసిన అనంతరం బొట్లు తదితర బాణా సంచా సామగ్రి కాల్చబడినవి.

ఈ ఊరేగింపు రాత్రి 12 గంటలకు ముగిసింది. ఊరేగింపు పొడవునా శ్రీ భట్టం శ్రీరామమూర్తికి హారతులు ఇవ్వబడినవి. పూలదండలు సమర్పింపబడినవి. వేదపండితులు వేదమంత్రాలు ఎత్తిస్తూ శ్రీ భట్టం శ్రీరామమూర్తిపై ఆశీర్వచనాలు చల్లారు.

శ్రీ నంబూద్రిపాద్‌ను రివిజనిస్టులు ఏకైంట్‌గా చిత్రించే ఎల్‌పోస్టర్లు ఫిబ్రవరి 15వ తేదీన పెక్కు ప్రదేశాలలో ప్రత్యక్షమైనట్టు తిరువేంద్రం వార్త.

# "అర్హతలు కలవారినే వైద్య కళాశాలలలో చేర్చుకొనాలి"

### కాకినాడలో శ్రీ రాజగోపాల్ వివరణ

కాకినాడ, ఫిబ్రవరి 17— డాక్టర్ పి. వి. ఎస్. రాజు అధ్యక్షతన రంగరాయ మెడికల్ కళాశాల దినోత్సవం జరిగింది. శ్రీ ఎం. వి. రాజగోపాల్ ముఖ్య అతిథిగా ఈ ఉత్సవాలలో పాల్గొన్నారు.

ఈ సందర్భంలో చిత్రకళా ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ బి. షణ్ముఖేశ్వరరావు సభికులను అహ్వానిస్తూ, ముఖ్యఅతిథిని పరిచయంచేశారు. విద్యార్థుల తరఫున శ్రీ జి. ఎస్. రామారావు ముఖ్య అతిథిని అహ్వానించారు. విద్యార్థి సంఘం కార్యదర్శి శ్రీ కె. కమలాకరరావు నివేదికను సమర్పించారు.

ఈ సంవత్సరం కళాశాలలో అర్హతలను బట్టి మాత్రమే చేర్చుకొనడం జరిగిందని డాక్టర్ షణ్ముఖేశ్వరరావు తమ నివేదికలో పేర్కొన్నారు. 45 లక్షల రూపాయల వ్యయంతో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి అవరణలో నిర్మిస్తున్న 600 పడకల వార్డుకు 20 లక్షల రూపాయలను కళాశాల పరిపాలకవర్గం ఇస్తున్నది. జనరల్ ఆసుపత్రి అవరణలో ఔట్ పేషంట్ బ్లాక్‌కు ఈ కళాశాల పరిపాలకవర్గం అయిదులక్షల రూపాయలను ఇచ్చింది. దీని నిర్మాణం దాదాపు పూర్తి కావచ్చిందని ఆయన పేర్కొన్నారు.

వైద్య కళాశాలలో అర్హతగలవారిని మాత్రమే చేర్చుకొనాలని శ్రీ ఎం. వి. రాజగోపాల్ పేర్కొన్నారు, ప్రవేశాలు తన వార్డులో చేరడానికే ఆసక్తి లవుతున్నారని, ఇది అమెరికాలో ఏర్పడ్డితికి భిన్నంగా వుందని శ్రీ రాజగోపాల్ అన్నారు.

డాక్టర్ లక్ష్మణస్వామి మొదలియార్ వైద్య విద్యపై సమర్పించిన నివేదికను గురించి శ్రీ రాజగోపాల్ వ్యాఖ్యానించారు.

డాక్టర్ పి. వి. ఎస్. రాజు బహుమతులను పంచారు.

## కేంద్రంతో సమానంగా డి. ఎ.

### పెంచాలని ఆంధ్ర యూనివర్సిటి ఉపాధ్యాయ సంఘం అధికారులకు విజ్ఞప్తి

వాల్తేరు, ఫిబ్రవరి 17— ఆంధ్ర యూనివర్సిటీ ఉపాధ్యాయసంఘం సర్వసభ్య సమావేశం ఇటీవల ఇక్కడ డాక్టర్ ఎన్. సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగింది. కేంద్ర విశ్వవిద్యాలయాలు ఇచ్చేమాదిరిగా కరవు భత్యం మున్నగు అలవెన్సులను చెల్లించవలసిందిగా ఈ సమావేశంలో యూనివర్సిటీ అధికారులను కోరారు.

కడచిన సంవత్సరం నుంచి శ్రీ వెంకటేశ్వర, ఉస్మానియా యూనివర్సిటిలలోని ఉపాధ్యాయులకు డి.ఎ.ఇస్తున్నారని, కేంద్ర ప్రభుత్వం రేట్ల ప్రకారం ఈ యూనివర్సిటిలలోనివారికి డి.ఎ. ను పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిందనికూడా ఈసమావేశంలో ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ధరలు విపరీతంగా పెరిగినటువంటి ఈరోజులలో డి.ఎ చెల్లించకుండా నడచే సంస్థలలో ఆంధ్ర యూనివర్సిటీకాలేజీలు మాత్రమేనని వారు పేర్కొన్నారు.

# "బాధ్యతాయుతమైన పార్టీ కాంగ్రెసు మాత్రమే"

## దానినే గెలిపించవలసిందిగా వివిధ ప్రాంతాలలో ప్రజలకు నాయకుల ఉద్బోధ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నరసారావుపేట, ఫిబ్రవరి 17—"అధికారంలో లేని పార్టీకి ఓట్లు ఇవ్వడం అనర్థకరం, అధికారంలో వున్న పార్టీకి ఓట్లు వేసి గెలిపిస్తేనే ప్రజలు మరింతఅభివృద్ధిని, అభ్యుదయాన్ని సాధించుకో గలుగుతుంది. అంతేకాదు, అధికారంలో ఉన్న పార్టీ వాగ్దానాలు చేసి, ప్రజలను మభ్యపెట్టి మోసగించదు, ఈ సత్యాలను గుర్తించి, అభివృద్ధికి కృషి చేయగల కాంగ్రెసు పార్టీకే ఓట్లు ఇవ్వండి."అని డాక్టరు బెజవాడ గోపాలరెడ్డి మొన్న ఎడ్లగూడపాలెంలో కాంగ్రెసు సమితి అధ్వర్యాన జరిగిన మహాసభలో ఉద్ఘాటించారు, సభకు సర్పంచ్ శ్రీ అన్నవరం వెంకటనుబ్బయ్య అధ్యక్షత వహించారు.

షేక్ గఫ్ఫార్ సాహెబ్ ప్రసంగిస్తూ, ప్రతి ఎడిలు దేశంలో జరిగే అభివృద్ధికి అటంకమవరవలసినే దృష్టితోనే వ్యవహరిస్తున్నాయని, ఇదివిలో లేనప్పుడే వీటి ధోరణులు అభివృద్ధినిరోధకంగావుంటున్నాయన్న సంగతిని ఓటర్లు గుర్తించి, విచక్షణజ్ఞానంతో ఓట్లు వేయవలెనని అన్నారు.

నరసరావుపేట లోకసభ నియోజకవర్గం కాంగ్రెసు అభ్యర్థి శ్రీ మద్ది సుదర్శనం మాట్లాడుతూ, కాంగ్రెసు మినహా వేరొక పార్టీకి ప్రభుత్వాన్ని నెలకొల్పే శక్తి సామర్థ్యాలు లేవని. ఎప్పటికైనా, దేశం ఇంకా పురోగమించవలెనంటే అధికారంలో గల కాంగ్రెసుపార్టీనే గెల్పించవలెనని విజ్ఞప్తి చేశారు.

స్వతంత్రపార్టీ జమీందారులు, పెట్టుబడిదారుల పార్టీఅని, కమ్యూనిస్టుపార్టీలు రష్యా చైనాకు అమ్ముడుపోయాయని, వాటికి ఓట్లిస్తే తిరిగి భయంకరమైన దాస్యానికి లోనుకావలసి వస్తుందని, కనుక ఈ పరిస్థితులలో కాంగ్రెసుకు ఓట్లువేసి గెలిపించడం మినహా వేరే గత్యంతరం లేదని శ్రీ మద్ది సుదర్శనం వక్కాణించారు.

అసెంబ్లీ అభ్యర్థి శ్రీ ఎక్కల రామయ్య కూడా సభలో ఉపన్యసించారు.

సభ ప్రారంభానికి ముందు బ్రహ్మాండమైన ఊరేగింపు జరిగినది.

నరసరావుపేట లోకసభ నియోజకవర్గానికి చెందిన మేడపి, గణపవరం, త్రిపురాంతకం, పుల్లల చెరువు, మర్రివేముల, నాయుడిపాలెం, వెంకటరెడ్డిపల్లె, శతకోట్లు తదితర గ్రామాలలో డాక్టరు బెజవాడ గోపాలరెడ్డి పర్యటించి కాంగ్రెసు అభ్యర్థులను గెలిపించవలసినదిగా ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా కొన్ని గ్రామాలలో పద్దేయేత్తున ఊరేగింపులు జరిపారు.

ఈ నియోజకవర్గంలో కాంగ్రెసు అభ్యర్థులకే విజయావకాశాలు అత్యధికంగా కనిపిస్తున్నాయి.

### కాళహస్తిలో ఊరేగింపు

కాళహస్తి, ఫిబ్రవరి 17— మొన్న పట్టణంలోకాంగ్రెసు పార్టీవారు హుసలపీఠి నుంచి ప్రత్యేకంగా జాతీయ నాయకుల చిత్రాలతో అలంకరించిన ఏడు ట్రాక్టర్లు పైలట్లువలె ముందుగా పోగా, మోటారు సైకిళ్ళలో ఊరేగింపు జరిపారు. తాలూకా గ్రామాల నుంచి సుమారు ఏడు వందల జతల ఎడ్లతో కాంగ్రెసు అభ్యర్థి, రాష్ట్ర విద్యామంత్రి శ్రీ అడ్డూరి బలరామరెడ్డి, కాంగ్రెసువాదులు పట్టణమంతా ఊరేగారు.

చేరివారి మందపంపద్వ కాంగ్రెసు ఎన్నికల బహిరంగసభ మున్సిపల్ చైర్మన్ శ్రీ మాధవరావు అధ్యక్షతన జరిగినది. తమపై ప్రత్యర్థులు చేసిన నవళ్ళకు, ప్రకటనకు జవాబుచెబుతూ కాంగ్రెసు అభ్యర్థి మంత్రి శ్రీ బలరామరెడ్డి ఉపన్యసించారు.

తాలూకా గౌరవాన్ని పూర్వంవలెనే నిలబెట్టి, కాంగ్రెసును గెలిపించవలసిందిగా అయన కోరారు.

### రావిరాల

జగయ్యపేట, ఫిబ్రవరి 17— కాంగ్రెసు ఎన్నికల ప్రచారం సందర్భంగా మొన్న రావిరాలలో బహిరంగసభ జరిగినది. కాంగ్రెసు అభ్యర్థి శ్రీ శ్రేష్ఠి ఉపన్యసించారు.

డాక్టరు కె. వీరభద్రరావు అధ్యక్షత వహించారు. సభలో శ్రీయుతులు చిల్లకంటి పూర్ణచంద్రరావు. వాసిరెడ్డి సుందర్రాజు, దర్శి దాశేశ్వరరావు, లింగగిరి రాములు ఉపన్యసించారు గ్రామ రైతులు, హరిజనులు పాల్గొని కాంగ్రెసు అభ్యర్థిని గెలిపించగలమని వాగ్దానం చేశారు.

### పెద్దాపురంలో బాలలచే జనవాక్య నేకరణ

పెద్దాపురం, ఫిబ్రవరి 17— దాల బాలికలు కొందరు 15 వ తేదీన ఇక్కడ బేబీ చత్వాయి శారదారాణి ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశానికి హాజరయి, పెద్దాపురం నియోజకవర్గం నుంచి పోటీచేస్తున్న అయిదుగురు అభ్యర్థుల రాజకీయ జీవితాలను పరిశీలించారు. వీరు జరిపిన రహస్య ఎన్నికలో నూటికి తొంభై మంది కాంగ్రెసు అభ్యర్థి శ్రీ కొండపల్లి కృష్ణమూర్తికే వోటు చేశారు. మెజారిటీ నిర్ణయం ప్రకారం మిగిలిన బాలలు కూడా కాంగ్రెసు అభ్యర్థి ఘన విజయాన్ని చేకూర్చవలెనని తమ తమ తెలివిసలహా ఇవ్వడానికి వారు ఏకగ్రీవంగా తీర్మానించారు.

### వైద్యులకు రాష్ట్ర ఆయుర్వేద మహామండలి విజ్ఞప్తి

గుంటూరు, ఫిబ్రవరి 17— ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహామండలి ప్రధాన కార్యదర్శి డాక్టర్ గరువయ్యంతులు ఒక పత్రికా ప్రకటనచేస్తూ, కాంగ్రెసు అభ్యర్థులకే ఓట్లు వేయవలసిందిగా రాష్ట్రంలోవున్న ఆయుర్వేద వైద్యులందరకూ విజ్ఞప్తిచేశారు.

ప్రజాస్వామం పరిరక్షణకు, కష్టార్జితమైన స్వాతంత్ర్యం రక్షణకు కాంగ్రెసుకే ఓట్లు వేయడం చాలా అవసరమని ఆయన వివరించారు.

### ఉంగుటూరులో శ్రీ మూర్తిరాజుకు యాదవ సంఘం మద్దతు

ఏలూరు, ఫిబ్రవరి 17— పశ్చిమగోదావరిజిల్లా యాదవ సంఘం అధ్యక్షులు శ్రీ కొమ్మా రామచంద్రరావు నేడొక ప్రకటన చేస్తూ, ఉంగుటూరు నియోజకవర్గం నుంచి అసెంబ్లీ స్థానానికి పోటీచేస్తున్న కాంగ్రెసు నాయకులు శ్రీ చింతలపాటి వరప్రసాదమూర్తిరాజు ఘనమైన విజయాన్ని పొందడానికి యాదవులందరు తమ ఓట్లను వేయడమే గాక, ఆయన గెలుపుకు హార్దికంగా కృషి చేయవలసినదిగా విజ్ఞప్తి చేశారు.

### రాజమండ్రిలో శ్రీ క్రొవ్విడి లింగరాజు విజ్ఞప్తి

రాజమండ్రి, ఫిబ్రవరి 17 — అంతర్జాతీయ రంగంలో ఇండియా ఆర్థిక స్థితిని నిలబెట్టడానికి దేశంలో సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి కాంగ్రెసు అభ్యర్థికి ఓటువేసి గెలుపించవలసిందిగా గిరిజనపేట ఎన్నికల ప్రచారసభలో మొన్న రాత్రి ప్రసంగిస్తూ రాజమండ్రి పౌరులకు శ్రీ కె. లింగరాజు విజ్ఞప్తిచేశారు. ఈ నియోజకవర్గంనుంచి కాంగ్రెసుపార్టీ టికెట్‌పై అసెంబ్లీకి శ్రీ పోతుల వీరభద్రరావు పోటీచేస్తున్నారు.

ప్రస్తుతం దేశంఎదుర్కొంటున్న కరువు, విదేశీ వత్తిడి మున్నగు సమస్యల నుంచి కాంగ్రెసు పార్టీ మాత్రమే దేశాన్ని రక్షించగలదని ఈ సభకు అధ్యక్షత వహిస్తూ శ్రీ మారిన నర్సన్న పేర్కొన్నారు. కాపన సభకు శ్రీ వీరభద్రరావును, లోకసభకు శ్రీ డి. ఎస్. రాజును గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

### విజయవాడలో ఎన్నికల సమాచారం తెలిపే టెలిఫోన్

విజయవాడ, ఫిబ్రవరి 17— ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని అసెంబ్లీ, పార్లమెంటరీ నియోజకవర్గాలలో ఫిబ్రవరి 22 వ తేదీ నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభమౌతుంది. ఎన్నికల ఫలితాల సమాచారాన్ని తెలియజేయడానికి విజయవాడలో ప్రభుత్వం ప్రత్యేకంగా 7211 నెంబరు టెలిఫోన్‌ను ఏర్పాటు చేసింది. ఆ నంబరుకు డయల్ చేసి, ఎన్నికల ఫలితాల సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చు.

తిరుచిరాపల్లి సమీపాన వున్న అచప్పం కుళం గ్రామంలో డి.ఎం.కె. కాంగ్రెసు వలంటీర్ల మధ్య ఫిబ్రవరి 14న జరిగిన సంఘర్షణలో ఏడుగురు గాయపడ్డారు.

# కొత్తపేటలో మొన్నటి పోలింగ్

### చురుకుగా జరిగినట్టు వార్త

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

అందాజీపేట, ఫిబ్రవరి 17—కొత్తపేట నియోజకవర్గంలో పోలింగ్ ముమ్మరంగా సాగింది. పోలింగ్ కేంద్రాలు తెరచేసరికే గ్రామాలలో ఓటర్లు బారులుతీర్చి నిలబడ్డారు. 75 శాతం ఓటర్లు మధ్యాహ్నం ఒంటిగంటకే కేంద్రాలవద్ద గుమికూడారు. ఉదయంపూట ఓటర్లు విశేషంగా పాల్గొన్నా పోలింగ్ మాత్రం మందకొడిగాసాగినది. మధ్యాహ్నం పోలింగ్ చురుకుగాజరిగినది. నియోజకవర్గం మొత్తంపై 80 శాతం ఓట్లు పోలయ్యాయి. ఎండ తీవ్రత హెచ్చుగా ఉన్నా ఓటర్లు. ముఖ్యంగా స్త్రీలు పిల్లలతో సహా సహనంతో ఓటరులతరలబడి లైనులలో నిలచి ఓటుచేశారు. గట్లలో అధిక శాతం కాంగ్రెసు అభ్యర్థికే పోలయ్యాయని భావిస్తున్నారు.

పోలయిన ఓట్లలో 80 శాతం కాంగ్రెసుకు వచ్చిన గ్రామాలలో, వానపల్లి, ఓటలంక, రావులపాలెం. గంటి,గంటిపెదపూడి, ఊడుమూడి, బెల్లంపూడి. కాపిపూడి, నర్సిరీమిల్లి. గ్రామాలు ప్రధానమైనవట్టివని చెబుతున్నారు.

ఆత్రేయపురంలో సూడు సంవత్సరాల వృద్ధనారీ ఓటు చేసినది. ఇక్కడ ఒక గర్భిణీ శ్రీ ఓటువేసి కొద్ది గంటాలు వెళ్ళగ పిండనే ప్రసవించినది. గంటి. గంటిపెదపూడి, ఊడుమూడి. బెల్లంపూడి. గ్రామాలలో 80 శాతం ఓట్లు మధ్యాహ్నం రెండు గంటలకే పోలయ్యాయి.

ర్యాలి. వానపల్లి, పొగడలపల్లి, గోపాలపురం, కొత్తపేట, దేవరవారి గ్రామాలలో పోలింగ్ నెమ్మదిగా జరిగినది. పోలింగ్ కేంద్రాల బయట పందిళ్ళు లేని కారణంతో మండుటెండలో నిలచి ఓటర్లు అవస్థపాలయారు.

# విజయవాడ ఆకాశవాణి క్లబ్బు

### బీహారు క్షామ బాధితుల సహాయార్థం నిధి సేకరణ

విజయవాడ, ఫిబ్రవరి 17—విజయవాడ ఆకాశవాణి క్లబ్బువారు బీహారు క్షామ నివారణార్థం ప్రధాని నిధికై మొన్న ఒక వినోద కదంబ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసి సుమారు ఏడు వేల అయిదు వందల రూపాయలను సేకరించడమే కాకుండా, ఒక రోజు జీతాన్ని కూడా విరాళంగా ఇచ్చి తమ దేశభక్తిని ఋజువు చేసుకున్నారు.

నిలయ కళాకారులందరు పాల్గొన్న ఆనాటి సంగీత, నృత్య, నాటక కదంబ కార్యక్రమం ఎంతో ఉన్నతస్థాయిలో నిర్వహింపబడి ప్రేక్షకుల మన్ననలందుకుంది. శ్రీ ఓలేటి వెంకటేశ్వర్లు, కుమారి శ్రీరంగం గోపాలరత్నం, వింజమూరి లక్ష్మి, వి. బి. కనకదుర్గ, శ్రీయుతులు ఎన్. సి. వి. జగన్నాథాచార్యులు, వేమూరి సత్యనారాయణమూర్తి చక్కగా గానంచేసి ప్రేక్షకుల మన్నన లందుకున్నారు.

బేబీ జ్యోత్స్న అభినయించిన కూచిపూడి నృత్యం. దశావతారాలు. బాలగోపాలపదం కార్యక్రమానికి చక్కటి శోభనిచ్చింది.

అన్నిటికి మించి ప్రేక్షకుల కడుపుబ్బ నవ్వించినది విశ్వానాథ కవిరాజుగారి నాటిక "చౌంగాటకం," ఈ నాటికలో పాల్గొన్న నందూరు సుబ్బారావు, సి. రామమోహనరావు, కమలకుమారి ఎంతో సహజంగా, సమర్థవంతంగా నటించి నాటికను రక్తి కట్టించారు. ప్రకాశరావుగా నటించి శ్రీ నందూరి సుబ్బారావు ప్రేక్షకులను కడుపుబ్బ నవ్వించారు.

ఇవికాక. శ్రీ బందా కనకలింగేశ్వరరావు "బాహుక" ఏకపాత్రాభినయం, శ్రీ కందుకూరి చిరంజీవిరావు ఏకపాత్రాభినయం, బాలభారతి బాలికల "విశాలభారత" నృత్యం, జగతి ఆచార్య హాస్యచిత్రం కార్యక్రమానికి ఎంతో నింపుతనం చేకూర్చాయి. ప్రయాగ బృందంవారి వినోదాల వీరయ్య గిలిగింతలతో ఆనాటి కదంబ కార్యక్రమం ముగిసింది. కార్యక్రమం మధ్యలో విజయవాడ కేంద్రం డైరెక్టరు శ్రీ అప్పాజీ హుస్సేన్ తాము తలపెట్టిన ఈ మహత్కార్యానికి సహకరించి, విరాళాలిచ్చిన దాతలకు కృతజ్ఞత తెలుపుకుంటూ వారిని పూలమాలాలంకృతులను చేశారు.

సుమారు నాలుగు గంటల సేపు చక్కటి కార్యక్రమాలందించి, నిధిసేకరణకై ఆకాశవాణి విజయవాడ కేంద్రం క్లబ్బు సభ్యులు చేసిన కృషి శ్లాఘనీయం.

### లంకపల్లి పోలింగ్ స్టేషన్‌వద్ద గలాటా : పది మందికి గాయాలు

విజయవాడ, ఫిబ్రవరి 17-మొన్న మధ్యాహ్నం లంకపల్లిలో పోలింగ్ స్టేషన్‌వద్ద గలాటా జరిగినట్టు తెలియవచ్చింది.

అంతకుముందే రెండు లారీలలో గాజుల లంకనుంచి జనాన్ని లంకపల్లి పోలింగు స్టేషనుకు తరలించినట్టు, పోలింగు ముమ్మరంగా కొనసాగుతున్న సమయంలో ఓటర్లపై రాళ్ళు రువ్వినట్టు, తదుపరి వారు కర్రలతో ఓటర్లను కొట్టినట్టు తెలియవచ్చింది. శ్రీయుతులు వేమూరి వెంకట సుబ్బారావు, వి. సుబ్రహ్మణ్యం. దాసరి వెంకట్రామయ్య. వేమూరి శివరామ కృష్ణయ్య, వేమూరి శేషయ్య,వేమూరి వెంకట రత్నం, శ్రీమతి దాసరి పుష్పావతమ , వేమూరి మధుసూదనరావు. గరికపాటి నల్లయ్య ప్రభృతులకు బలమైన గాయాలు తగిలినట్టు తెలియవచ్చింది.

# పల్లెలు:బస్తీలు

సరసాపురం : ఇటీవల శ్రీ పెన్మెత్స రామరాజు మరణంవల్ల ఏర్పడిన స్థానిక పురపాలక సంఘం కార్యనిర్వాహక వర్గం సభ్యుని ఎన్నిక తొమ్మిదవ తేదీన మునిసిపల్ ఆఫీసులో చైర్మన్ శ్రీ కురిటేటి రామకృష్ణమూర్తి అధ్యక్షతన జరిగినది. శ్రీ వర్తినేని సూర్యనారాయణను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

నంద్యాల : స్థానిక పురపాలక సంఘం మహోన్నత పాఠశాలలో చాలాకాలం పని చేసిన ఆంధ్రోపాధ్యాయులు శ్రీ అనకల భోగిరెడ్డి మొన్న మృతి చెందారు. సహోపాధ్యాయులు తదితరులు సమావేశమై సానుభూతి సందేశాలను వెల్లడించారు. పాఠశాలను ఒకరోజు మూశారు.

పాలకొల్లు : స్థానిక పర్వక గుడిస్తాన సంఘంవారు గమినివారి తోటలో శ్రీ త్యాగి రాజస్వామి 22వ వార్షికోత్సవం, శ్రీ నారాయణదాసు వర్ధంతి జరిపారు. ప్రతిరోజు సంగీత కచ్చేరీలు, హరికథలు మొదలయినవి జయప్రదంగా జరిగాయి. ఉత్సవ కమిటీ ప్రెసిడెంటు శ్రీ వేదసభట్ల వెంకట సూర్యనారాయణమూర్తి పండన సమర్పణం కావించారు.

విశాఖపట్టణం : మొన్న సాయంత్రం స్థానిక ప్రేమసమాజం ఆవరణలో జాతీయ పోరుపు ఉద్యమ సంస్థ వివిధ పాఠశాలలకు చెందిన అనేకమంది విద్యార్థులకు బహుమతులను పంచినది. జిల్లా కలెక్టరు శ్రీ అసదుల్లాసయీద్ బహుమతులను అందచేశారు. సేవింగ్స్ అసిస్టెంటు రీజినల్ డైరెక్టరు శ్రీ పి. కొండారెడ్డి వందనసమర్పణం కావించారు.

జగ్గయ్యపేట : స్థానిక హైస్కూలులో వార్షిక ఆటలపోటీలను జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ ఆర్. చక్రధరరావు ఇటీవల ప్రారంభోత్సవం కావించారు, సభకు ద్రాపదేవలప్‌మెంటు అధికారి శ్రీ ఎస్. ధశరథరామయ్య అధ్యక్షత వహించారు. శ్రీ సి. హెచ్. బి. వి. శర్మ పతాకము ఎగురవేశారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎం. సుబ్బారావు వందన సమర్పణ గావించారు.

బాపట్ల : 12 వ తేదీ మధ్యాహ్నం ఇక్కడి ఎన్. జి. ఓ. లు క్లబ్‌లో స్థానిక ఆర్ట్స్, సైన్సు కళాశాల అర్థిక శాస్త్రోపన్యాసకులు శ్రీ ఇస్కా వసంతకుమార్ అధ్యక్షతన గిరిజనోద్యోగుల సమావేశం జరిగినది. పెక్కు సమస్యలను చర్చించారు. కార్యదర్శి శ్రీ జె. వెంకటేశ్వర్లు నివేదికను చదివారు.

విజయనగరం: స్థానిక రోటరీ క్లబ్బు సమావేశం శ్రీ యం. కృష్ణమోహన్ అధ్యక్షతన మొన్న జరిగినది. హిందీ మహావిద్యాలయం ప్రిన్సిపాల్ శ్రీ చిన్నవూరి సుబ్రహ్మణ్యం హిందీ భాష, సాహిత్య పరిణామక్రమాన్ని వివరించారు. శ్రీ ఎం. ఎస్. కామేశ్వరరావు వందన సమర్పణం చేశారు.

నరసరావుపేట : శ్రీ కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీ చంద్రశేఖర యతీంద్రులు పీఠాధిరోహణ మొనర్చి 60 ఏండ్లు అయిన సందర్భంగా స్థానిక శివాలయంలో ఆయనకు అఖండాయురారోగ్య ప్రాప్తికై ప్రార్థనలు, దేవీ పూజాభిషేకాలు జరిగాయి. జగద్గురు పుష్పగిరి పీఠం ఆస్థాన గౌరవ విద్వాంసులు శ్రీ చంద్రశేఖర సంయమీంద్రుని దయాసాంద్రతను. తపోనిష్ఠను గురించి వివరించారు.

### వైద్య విద్వాన్ పరీక్ష ఫలితాలు

విజయవాడ, ఫిబ్రవరి 17—గత ఆగస్టు నెలలో జరిగిన ఆంధ్ర ఆయుర్వేద పరిషత్తు వైద్య విద్వాన్ పరీక్షలలో ఈ కింది నెంబర్లు గల విద్యార్థులు ఉత్తీర్ణులయారు :

13, 18, 26, 48, 49, 50, 68, 73, 79, 113, 121, 134, 137, 142, 155, 170, 171, 188, 192, 198, 202, 226, 231, 233, 236, 253, 254, 262, 269, 270, 272, 273, 276, 279, 281, 292, 298.

### ఏలూరు : స్థానిక దీపద్వ కోపరేటివ్ ప్రొడక్షన్, సేల్ సొసైటీ ఎంప్లాయీస్ యూనియన్ సభ్యత్వ సమావేశం పురస్కరించుకొని ఇటీవల ఏలూరు చేనేత సహకార సంఘం ప్రెసిడెంటు శ్రీఆంధ్ర సూకరాజుకు వీడ్కోలు,నూతన అధ్యక్షునిగా ఎన్నికైన శ్రీ జక్కంగం రాఘవులుకు స్వాగతం చెప్పారు. శ్రీ నార్ల పూర్ణచంద్రరావు అధ్యక్షతన సభ జరిగినది. దీపద ఈకిందివారిని మేనేజింగు కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు: ప్రెసిడెంటు శ్రీ ఎర్రా భీమారావు శ్రీ లొట్టన వీరభద్రుడు వైస్‌ప్రెసిడెంటు, శ్రీ పడాల చల్లయ్య జనరల్ సెక్రటరీ, శ్రీ రెడ్డి బసవరాజు సెక్రటరీ, శ్రీ అల్లంకి సోమరాజు- ట్రెజరర్ - శ్రీయుతులు పడా

# నవంబరు 7 వ తేదీన ఢిల్లీలో జరిగిన సంఘటనలు

## రాజకీయ పక్షాలకు సంబంధం లేదని నేర పరిశోధనా సంస్థ దర్యాప్తులో వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17—

నవంబరు ఏడవ తేదీన పార్లమెంటు భవనానికి వెలుపల జరిగిన సంఘటనలలో ఏ రాజకీయపక్షానికి సంబంధం లేదని, ఈ సంఘటనలపై దర్యాప్తు జరిపిన కేంద్ర నేర పరిశోధనాసంస్థకు చెందిన అధికారుల బృందం అభిప్రాయపడినట్టు తెలుస్తున్నది.

కేంద్రనేరపరిశోధనాసంస్థకుచెందినపోలీసు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఎం. పి. సింగ్ ఈ బృందానికి నాయకత్వం వహిస్తున్నారు.

ఈ సంఘటనలు ముందుగా వేసుకొన్న పథకం ప్రకారం జరిగినవి కావని, గోరక్షణ సమితి నిర్వహించిన ప్రదర్శనలో పాల్గొన్న రౌడీలు హింసాదౌర్జన్యాలకు, గృహదహనకాండకు ఒడిగట్టారని పరిశోధక బృందం తెలియజేసినట్టు తెలుస్తున్నది.

ఢిల్లీ పోలీసుల సహకారంతో పరిశోధనలపై ఆధ్వర్యం వహించవలసిందిగా కేంద్ర నేర పరిశోధనా సంస్థ శ్రీ సింగ్‌ను ఆదేశించింది.

నమోదయిన 23 కేసులలో 18 కేసులలోగల వ్యక్తుల ఊరు తెలియడంలేదని, మిగిలిన అయిదు కేసులలో 91 మంది వ్యక్తులపై విచారణ జరగాలని శ్రీ సింగ్ మూడు నెలల పరిశోధన పిమ్మట తెలియజేశారు.

ఢిల్లీ పోలీసులు 91 మందిపై ఇప్పటికే చార్జీషీట్ సిద్ధం చేశారు. వీటిలో రెండింటిని మేజిస్ట్రేట్ ముందు దాఖలు చేశారు. వీరిలో ఎక్కువమంది 20, 25 సంవత్సరాలమధ్య వయస్సుగలవారిని తెలుస్తున్నది.

శ్రీ సింగ్‌కు ఈ పరిశోధనలో ఒక పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్‌లో సహా అనేకులు సీనియర్ పోలీసు అధికారులు తోడ్పడ్డారు. శ్రీ కామరాజ్‌తో సహా అనేక మంది పౌరులను ఈ బృందం ప్రశ్నించి, సాక్ష్యం సేకరించింది.

నవంబర్ ఏడవ తేదీన పార్లమెంటు భవనానికి వెలుపల జరిగిన హింసాసంఘటనలలో పోలీసులు కాల్పులు జరపగా కొంత మంది మరణించారు. పోలీసులతో సహా వందమందికి పైగా గాయపడ్డారు.

ఈ సంఘటనల ఫలితంగా మాజీ హోం మంత్రి శ్రీ నందా తమ పదవికి రాజీనామా చేశారు.

### కామరాజ్ ఇంటిపై దాడిచేసినవారు

నవంబర్ ఏడవ తేదీన ఢిల్లీలో జరిగిన సంఘటనల సందర్భంగా శ్రీ కామరాజ్ ఇంటిపై దాడిచేసిన వారికి 20 సంవత్సరాల వయస్సుగల ఒక విద్యార్థి, ఒక కారు డ్రైవర్ నాయకత్వం వహించినట్టు ఆరోపించబడింది.

నవంబర్ 7వతేదీనసంఘటనలపై దర్యాప్తు జరిపిన శ్రీ ఎం. పి. సింగ్ వీరిద్దరిపై వేరుగా నేరారోపణ పత్రాలను దాఖలు చేయాలని సూచించినట్టు తెలుస్తున్నది.

నవంబర్ ఏడవతేదీన కామరాజ్ ఇంటిపై దాడిజరిపి ఇంటికి నిప్పుపెట్టి ఆయన వంట మనిషిని పర్సనల్ అసిస్టెంట్‌ను కొట్టిన సంగతి పాఠకులకు విదితమే.

## పెద్దగోపతిలో ఘర్షణ

### ప్రజలను చెదరగొట్టడానికి గాలిలో పోలీసు కాల్పులు

ఖమ్మం, ఫిబ్రవరి 17— మొన్న సాయంత్రం పెద్దగోపతి గ్రామంలో ఘర్షణకు దిగిన కాంగ్రెసు, కమ్యూనిస్టు పార్టీ అనుయాయుల చెదరగొట్టడానికి పోలీసులు గాలిలో ఆయిదు రౌండ్లు కాల్చారు.

నిన్నటి ఘర్షణలో ఇద్దరు గాయపడినారు. కల్లూరు, బాలాపురంలో కూడా ఇట్టి ఘర్షణలే జరిగాయి.

### మంత్రి ఎస్ సంజీవరెడ్డి

మచిలీపట్నం, ఫిబ్రవరి 17— కేంద్ర రవాణా పౌర విమానయాన శాఖ మంత్రి శ్రీ ఎస్. సంజీవరెడ్డి 18 వ తేదీ మధ్యాహ్నంహైదరాబాద్ నుంచి కారులో బయలుదేరి జక్కుల, దన్నవాడలను సందర్శించి రాత్రికి హైదరాబాద్ వెడతారు.

19వ తేదీ ఉదయం విమానంలో హైదరాబాద్ నుంచి విజయవాడ చేరుకొని, అక్కడ నుంచి కారులో తెనాలి వెడతారు.

20 వ తేదీ సాయంత్రం తెనాలి నుంచి గుంటూరు వెడతారు. అక్కడ నుంచి 21వ తేదీ తెల్లవారుజాముకు గుంతకల్లు చేరుకుంటారు.

### వ్యవసాయోత్పత్తుల ఖర్చుల పరిశీలనలో తోడ్పాటుకు కమిటీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17— వివిధ వ్యవసాయ సరకుల ఉత్పత్తి ఖర్చుల విషయమై సలహాలను అందచేయడానికై కేంద్ర ప్రభుత్వం ఎనిమిది మంది సభ్యులతో ఒక స్థాయీ సంఘాన్ని నియమించింది.

దీనికి వ్యవసాయ ధరల పరిశీలక సంఘం అధ్యక్షుడు శ్రీ అశోకమిశ్రా అధ్యక్షుడుగా వుంటారు.

## "కాంగ్రెసుకే ఓట్లివ్వండి"

### పంజాబ్ ప్రజలకు ఇందిరా గాంధి విజ్ఞప్తి

చండీగఢ్ ఫిబ్రవరి17— అభ్యుదయ ప్రజాస్వామిక శక్తులు బలపడాలంటే కాంగ్రెసుకే ఓటు వేయాలని ప్రధాని ఇందిరా గాంధి పంజాబ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

పంజాబ్ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ జయిల్‌సింగ్‌కు వ్రాసిన ఒక లేఖలో ప్రధాని, ఎన్నికల సందర్భంలో తాను రాష్ట్రంలో పర్యటించలేకపోయినందుకు విచారం వెల్లడించారు.

ఇటీవల ఆమెకు తగిలిన గాయాల పరిణామంగా పంజాబ్ పర్యటన జరపలేకపోయారు.

పంజాబ్ ప్రజల ధైర్య స్థయిర్యాలు, ఉత్సాహ ఉద్రేకాలు తనకు, ఇతర రాష్ట్రాల ప్రజలకు ఉత్సాహాన్ని కల్పిస్తాయని శ్రీమతి గాంధి ప్రశంసించారు.

దేశరక్షణ కృషిలోనేమి, అభ్యుదయ ప్రణాళికల నిర్వహణలోనేమి పంజాబ్ ప్రజలపై దేశం ఎక్కువ ఆశలను పెట్టుకొంటుందని ఆమె అన్నారు.

కాంగ్రెసుకే ఓటుచేయాలని ప్రజలకు విజ్ఞప్తిచేస్తూ శ్రీమతి గాంధి కాంగ్రెసు విధానాలు సోషలిజంపైన, మత రహిత లౌకిక రాజ్య నిర్మాణంపైన ఆధారపడి వున్నవని వివరించారు.

### శ్రీ కామరాజ్ విజ్ఞప్తి

కాంగ్రెసుకు వ్యతిరేకంగా పనిచేస్తున్న కొన్ని శక్తులు ప్రజాస్వామ్య వ్యతిరేకమైనట్టివి. అభివృద్ధి నిరోధకమైనట్టివి. జాతీయ విద్రోహ కరమైనట్టివి అని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ పేర్కొన్నారు.

కాంగ్రెసుకు ఓటు చేయవలసిందిగా పంజాబ్ ప్రజలకు విజ్ఞప్తిచేస్తూ శ్రీ కామరాజ్ ఈ అభివృద్ధి నిరోధక శక్తులలో కొన్ని అభ్యుదయము, సమానావకాశాలపట్ల గ ఎక్కువ వాంఛను వ్యతిరేకిస్తున్నట్టు వివరించారు.

ప్రస్తుతం దేశాన్ని ఎదుర్కొంటున్న క్లిష్ట దశలో కాంగ్రెసు ఒక్కటే బలమైన ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని స్థాపింతగలదని అన్నారు.

## 25 మంది దొంగ ఓటర్ల పట్టివేత

### మద్రాస్‌నగరంలో

మద్రాస్, ఫిబ్రవరి 17— ఓటు వేయాలనే ఆసక్తితో ఒక యువకుడు ఓటరుగా నటించి పోల్ చేయబోవడంతో నిన్న పోలీసుల నిర్బంధంలోకి వెళ్ళవలసివచ్చింది. ఆ యువకుని పేరు మహ్మద్ షరీఫ్. ఎస్. ఎస్. ఎల్. సి. విద్యార్థి ఈ వరకే పోలింగ్ స్టేషన్‌లో ప్రవేశించి, ఓటు వేసిన ఒక వ్యక్తి పేరుచెప్పి తనకు బ్యాలెట్ పత్రాన్ని ఇవ్వమని కోరాడు.

ఇదే విధంగా ఒక యువతి, తాంబరం విమాన కేంద్రంలో పనిచేసే మరొక మహిళ దొంగఓటరుగా నటించారు. ఈ విధంగా నటించినవారు మొత్తం 25 మంది. వీరిలో అయిదుగురు స్త్రీలు ఉన్నారని ఎనిమిది మంది మినహా మిగతావారిని జామీనుపై విడుదల చేయడం జరిగిందని పోలీస్ వర్గాలు తెలిపాయి.

## ఒకే ఒక మహిళా ఓటరు

జైపూర్, ఫిబ్రవరి 17—ఉదయపూర్‌జిల్లా కుంబాల్‌గర్ నియోజకవర్గంలోని బస్సీ పోలింగ్ కేంద్రంలో ఒకే ఒక మహిళా ఓటరు తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఆ గ్రామంలో 595 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. పురుషులుమాత్రం అధిక సంఖ్యలో ఓటుచేశారు.

### డార్జిలింగ్ సమీపంలో ఇద్దరు కాంగ్రెసువాదులకు రాళ్ళదెబ్బలు

డార్జిలింగ్, ఫిబ్రవరి 17 — ఇక్కడ నుంచి ఎనిమిదిమైళ్ళ దూరంలో వున్న గింగ్ వద్ద కొందరు రాళ్ళు రువ్విన సంఘటనలో ఇద్దరు కాంగ్రెసువాదులు గాయపడినట్టు పోలీసు వర్గాలనుంచి అందిన వార్తల ద్వారా తెలుస్తున్నది.

## "సంకుచిత దృక్పథంతో వ్యవహరించడం హానికరం"

### దేశశ్రేయస్సును దృష్టిలో వుంచుకొని ఎన్నికలలో పాల్గొనాలని చవాన్ విజ్ఞప్తి

కల్యాణ్, (మహారాష్ట్ర) ఫిబ్రవరి 17—

ఎన్నికలలో ఓట్లు వేసేటప్పుడు ప్రజలు కుల, మత వివక్షతలను, ఇతర సంకుచితాభిప్రాయాలను పెట్టుకొనరాదని కేంద్ర హోం మంత్రి శ్రీ చవాన్ విజ్ఞప్తి చేశారు.

నిన్న ఇక్కడ జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ ఇప్పుడు మనదేశంలో జరుగుతున్న ఎన్నికలను యావత్ప్రపంచం ఆసక్తితో పరిశీలిస్తున్నదని, కనుక ప్రజలు అప్రమత్తంగా మెలగాలని అన్నారు.

గతంలో విదేశీయులు ఇండియాపై దురాక్రమణ చేయడానికి సాహసించేటప్పుడు ప్రజలు కొరవడడం కారణం కాదని, మనలోని అనైక్యతే కారణమని చవాన్ అన్నారు.

దేశ సమైక్యాన్ని సాధించడం గత 20 సంవత్సరాలలో కానవచ్చిన ఘన విజయమని ఆయన వివరిస్తూ గతంలో విదేశీ దురాక్రమణలను పంజాబ్‌లో, మరాఠీలో ఎదిరిదగా ఎదుర్కొనగా ఇటీవల పాక్ చైనాల దురాక్రమణలను భారతీయులంతా కలిసి ఎదుర్కొన్నారన్నారు.

ఈ సమైక్యాన్ని ఏ పరిస్థితులలోను మనం కోల్పోరాదని చవాన్ హెచ్చరించారు.

ఓట్లు వేసేముందు ప్రజలు వివిధ పార్టీలను, వాటి కార్యక్రమాలను దృష్టిలో వుంచుకొనాలని చవాన్ అన్నారు.

ఇండియాకు పార్లమెంటరీ ప్రజాస్వామ్య విధానం తగినది కాదని, అందువల్ల ఈ దేశంలో ఇవే తుది జనరల్ ఎన్నికలని పెక్కుమంది విదేశీ పరిశీలకులు చెబుతున్నట్టు చవాన్ పేర్కొంటూ, నెహ్రూ మరణించిన తర్వాత పాకిస్తాన్ తదితర పొరుగుదేశాల వలెనే ఇక్కడ కూడా ప్రజాస్వామ్యం అడుగంట గలదని ఈ పరిశీలకులు భావించారన్నారు.

దేశాన్ని సమైక్యం చేసి పటిష్ఠపరచగలదని, ఇప్పుడు మన దేశంలో ప్రజాస్వామ్యం సుస్థిరంగా వుండగలదని ఈ ఎన్నికలలో ప్రజలు నిరూపించవలసి వుందని చవాన్ అన్నారు.

ప్రతిపక్షాలలు ప్రజాస్వామ్య విరుద్ధమైన విధానాలు అవలంబిస్తున్నవని ఆయన విమర్శించారు.

తర్వాత నిన్నరాత్రి థానాలో జరిగిన మరొక సభలో చవాన్ ప్రసంగిస్తూ కాంగ్రెసును ఓడించడ మొక్కటే ప్రతిపక్షాల లక్ష్యమని అన్నారు.

నేడు దేశంలో పటిష్ఠమైన విధానాలతో కూడిన సుస్థిర ప్రభుత్వం అవసరమని, వివిధ పార్టీల సమైక్య సంఘటనలవల్ల ఈ మన్నిర ప్రభుత్వ స్థాపన సాధ్యంకాదని ఆయన అన్నారు.

ఈ ఎన్నికలలో కాంగ్రెసు మంది మెజారిటీతో గెలుపొందగలదన్న అభిప్రాయాన్ని ఆయన వెలిబుచ్చారు.

## సరిహద్దు గ్రామంలో పిరంగిషెల్ ప్రేలి 9 మంది పిల్లల మృతి

బికనీర్, ఫిబ్రవరి 17— బికనీర్‌జిల్లా రంజర్‌పురాకు సమీపంలో గల ఒక సరిహద్దు గ్రామంలో శత్రు షెల్ ప్రేలగా ఆడుగుడు బాలికలతో సహా తొమ్మిది మంది పిల్లలు దనిపోయారు. ఇద్దరికి తీవ్రమైన గాయాలు తగిలాయి.

ప్రమాద స్థలాన్ని చూచివచ్చిన విమ్యట సరిహద్దు భద్రతాదళానికి చెందిన ఒక అధికారి భారతీయ ప్రాంతంలో పదిమైళ్ళలోపల వున్న ఒక గ్రామంలో ఈ సంఘటన జరిగినట్టు తెలియజేశారు.

ఒక బాలుడు నిషిద్ధమైన మోర్టార్ రేంజి నుంచి మూడు అంగుళాల పొడవుగల ఈ షెల్‌ను తెచ్చి ఆడుకొంటూవుండగా ఇది ప్రేలిందట.

## నైజాం నవాబుకు అస్వస్థత

హైదరాబాద్, ఫిబ్రవరి 17—నైజాం నవాబు అస్వస్థులుగా వున్నారు. శయ్యాగత స్థితిలో వున్నారు.

హైదరాబాద్ మాజీ పరిపాలకుని ఆరోగ్యం పట్ల కింగ్‌కోఠి వర్గాలవారు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు.

కింగ్‌కోఠిలో ఇటీవలకెన్సరూ-లేసంతగా దీపాలు వెలగడం కానవస్తున్నదని యు. ఎన్. ఐ. విలేకరి వ్రాస్తున్నారు.

బుఖారెస్టులో ఇటీవల కుదిరిన ఒకఒప్పందం ప్రకారం చైనాకు దుమేనియా నౌకలు, ట్రక్కులు, ఉక్కుగొట్టాలు ఎగుమతి చేయగలదని నవచైనా వార్తాసంస్థ 16 వ తేదీన ప్రకటించింది.

నికోబార్ దీవులలో ఓటు చేసే విధానాన్ని వోటర్లకు అధికారులు వివరిస్తున్నారు

## శ్రీ సంజీవరెడ్డికి మంచి మెజారిటీ రాగల సూచనలు

అనంతపురం, ఫిబ్రవరి 17 — కేంద్ర మంత్రి శ్రీ సంజీవరెడ్డి పోటీ చేస్తున్న హిందూపురం లోకసభ నియోజక వర్గంలో మొన్న పోలింగ్ ప్రశాంతంగా ముగసింది.

నగటున నూటికి 60వంతుల ఓట్లు పోల్ అయినట్టు తెలుస్తున్నది.

పోలింగ్‌వైఖరిని బట్టిచూస్తే శ్రీ సంజీవరెడ్డి మంచి మెజారిటీతో గెలవగల సూచనలు కానవస్తున్నవి.

ఇక్కడ అసెంబ్లీ నియోజకవర్గాలలో కదిరి, గోరంట్ల పెనుకొండలలో కాంగ్రెసు అభ్యర్థులు కూడా మంచి మెజారిటీతో గెలిచే అవకాశాలున్నవి.

హిందూపురం అసెంబ్లీనియోజకవర్గంలో మాత్రం కాంగ్రెసు అభ్యర్థికి, ఇండిపెండెంటుకు మధ్య తీవ్రమైన పోటీ జరిగినట్టు తెలుస్తున్నది.

మనులైలో ఫిబ్రవరి 16వ తేదీ రాత్రి కాంగ్రెసు, డి.ఎం.కె. అభిమానుల మధ్య జరిగిన సంఘర్షణతో అర్గురు గాయపడ్డారు.

## ధరవరలు

విజయవాడ, ఫిబ్రవరి 17—

**బులియన్ మార్కెట్**

| | |
|---|---|
| పెండి 1 కిలోగ్రాము | 355.00 |
| " 10 గ్రాములు | 3.65 |

**మద్రాసు మార్కెట్**
(ఓపెనింగ్)

మద్రాసు, ఫిబ్రవరి 17—

| | |
|---|---|
| పేరుశనగ మూట | 466.0 |
| పేరుశనగ పిండి | 50.00 |
| పేరుశనగ నవ్వు | 180.00 |
| ఆముదం సూళె | 330.00 |
| **కొబ్బరికాయలు [1000]** | |
| విజయవాడలో కొత్తవి | 410.00 |
| పాతవి | 430.00 |
| పాలకొల్లులో కొత్తవి | 370.00 |
| పాతవి | 390.00 |
| అమలాపురంలో కొత్తవి | 350.00 |
| పాతవి | 390.00 |

**హైదరాబాద్ ధరవరలు**

హైదరాబాద్, ఫిబ్రవరి 17—

శ్రీ కె. జయప్రకాశ్‌రావ్ అండ్ కో వారి వద్ద నేటి ధరవరలు ఈ విధంగా వున్నాయి. (ఫోన్ : నెం. 43339).

[ధరలు 100 కె. జి. లకు]

| | | |
|---|---|---|
| వరుపు | 130.00 | 136.00 |
| కందులు | 106.00 | 110.00 |
| ఎర్ర కందులు | 90.00 | 93.00 |
| పెసలు | 165.00 | 180.00 |
| మినుములు | 147.00 | 148.00 |
| శనగలు | 147.00 | 148.00 |
| నల్ల ఉలవలు | 61.00 | 63.00 |
| వెల్లం | 92.00 | 97.00 |
| శెనగలు | 55.00 | 56.00 |
| మిర్చి | 340.00 | 390.00 |
| చింతపండు | 135.00 | 240.00 |
| ఉల్లిగడ్డలు | 35.00 | 43.00 |
| ఈరుమలు | 116.00 | 119.00 |
| నువ్వులు [తెల్లవి] | 200.00 | 250.00 |
| వ్రత్తిగింజలు | 78.00 | 80.00 |
| పెద్ద కందిపప్పు | 132.00 | 135.00 |
| చిన్న కందిపప్పు | 115.00 | 117.00 |
| పేరుశనగపప్పు | 114.00 | 115.00 |
| ధనియాలు | 195.00 | 220.00 |
| ఇలాకాయ | 80.00 | 130.00 |
| ఇలాకి పలుకులు [పెద్దవి] | 248.00 | 253.00 |
| ఇలాకి పలుకులు [చిన్నవి] | 180.00 | 183.00 |
| ఆముదాలు | 145.00 | 150.00 |
| మినపపప్పు | 190.00 | — |
| పెసరపప్పు | 162.00 | 165.00 |
| మంచినూనె | 44.00 | 46.50 |

## క్రీడాభిరామం

### రోవర్స్ కప్ ఫుట్‌బాల్:

## గోవా సిగ్నల్స్ దళం జట్టుపై హైద్రాబాద్ టెలిఫోన్స్ గెల్పు: రెండవ రౌండులో ప్రవేశం

బొంబాయి, ఫిబ్రవరి 17—

ఇక్కడ జరుగుతున్న రోవర్స్ కప్ ఫుట్‌బాల్ టోర్నమెంటులో హైదరాబాద్ టెలిఫోన్స్ బృందం, గోవా సిగ్నల్స్ దళం జట్టులు నిన్న తిరిగి ఆడిన మొదటి రౌండు ఆటలో హైదరాబాద్ టెలిఫోన్స్ జట్టు గెలిచింది.

హైదరాబాద్ జట్టు వారు రెండవ రౌండ్‌లో బెంగుళూరు సి. ఐ.ఎల్. బృందం వారితో ఆడతారు.

సుదేవన్, రోమ, పవిత్రన్, ఇ పా. మాయార్కృష్ణ, జార్జి, లింగడో, భాస్కరన్. రిఫరీ : సి. రాఘవన్.

### మూడవ రౌండ్‌లో జలంధర్ ప్రవేశం

హరియాణ్ లీగు చాంపియన్స్ జాతీయ స్పోర్ట్స్ క్లబ్‌వారిని ఓడించి జలంధర్ రీజర్వ్స్ క్లబ్ వారు మూడవ రౌండ్‌లో ప్రవేశించారు.

21 వ నిమిషంలో సెంటర్ ఫార్వర్డు ఇందర్‌సింగ్ గోలును సంపాదించడంతో జలంధర్ జట్టుకు ఈ విజయం దక్కింది.

ఇప్పటికి వీరు బెంగుళూరు ఎల్. ఆర్. డి. ఇ. జట్టుతో ఆడతారు.

తాజా జట్టుకు చెందిన నారాయణ్ గోలు కీపింగులో చూపిన నైపుణ్యంవల్ల తాజా జట్టుకు ఘోర పరాజయం తప్పింది.

జలంధర్ జట్టులో ఇందర్‌సింగ్ అట చివరిలో మంచి నైపుణ్యంతో ఆడి నారాయణ్ కన్నుకప్పి గోలుకొట్టగల్గాడు.

### హైదరాబాద్ జట్టు ప్రతిభ

గోవా జట్టుకంటె, హైదరాబాద్ టెలిఫోన్సు బృందంవారు సూపర్ బాగా ఆడారు. 25 వ నిమిషంలో ఇన్‌సైడ్ లెఫ్ట్ భాస్కర్ రావు మొదటి గోలును సంపాదించారు. గోవా జట్టులోని జార్జి దానికి సమానంగా ఇంటర్‌వెల్‌కు ముందు ఒక గోలు కొట్టారు.

ఆట ద్వితీయ భాగంలో హైదరాబాద్ జట్టులోని సెబాస్టియన్ విజయం తెచ్చిపెట్టిన రెండవ గోలును కొట్టారు.

హైదరాబాద్ జట్టులోని క్రీడాకారులు: జహంగీర్‌ఖాన్, జగన్నాథన్, కృష్ణ, నారాయణ్, ఫరూక్‌అలీ, నిగామోరి, వకూర్. మోయిన్ సెబాస్టియన్, భాస్కరరావు, జయనారాయణ్. గోవా సిగ్నల్స్ దళం జట్టులోని క్రీడాకారులు: సన్యాల్, దాను.

నైనిటాల్ జిల్లాలోని గరంపాణిలో ఫిబ్రవరి 15వ జరిగిన ఎన్నికల సంఘర్షణలో ఇద్దరు గాయపడినట్టు లక్నోలో వార్త.

### ఎ. ఆర్ మిశ్రా స్మారక ఫుట్‌బాల్ టోర్నమెంట్

లక్నో, ఫిబ్రవరి 17— ఇక్కడ జరుగుతున్న ఎ. ఆర్. మిశ్రా స్మారక ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో లక్నోకు చెందిన ఆర్. డి. ఎస్. ఒ. జట్టును ఓడించి కంటోన్మెంట్ హీరోస్ బృందంవారు సెమీఫైనల్స్‌లోకి ప్రవేశించారు. స్కోరు : 3-1.

## గౌతులచ్చన్న భార్యపై దౌర్జన్యం

### ఇచ్ఛాపురంలో నిరసన సభ

శ్రీకాకుళం, ఫిబ్రవరి 17—శ్రీ గౌతులచ్చన్న భార్య శ్రీమతి యశోదాదేవి లచ్చన్నపై జరిగిన దౌర్జన్యానికి నిరసన సూచకంగా ఇచ్ఛాపురం నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి బస్సులమీద, బళ్ళమీద వచ్చిన దాదాపు ఐదు వేలమంది ప్రజలు 14వ తేదీ సాయంత్రం ఇచ్ఛాపురం వీధులగుండా ఊరేగి, అనంతరం బహిరంగ సభ జరిపారు.

ఈ నియోజకవర్గం స్వతంత్రపార్టీ కార్యదర్శి శ్రీ గోపాలస్వామి సభకు అధ్యక్షత వహించారు.

ఈ దౌర్జన్య సంఘటనను నిరసిస్తూ పలువురు వక్తలు ప్రసంగాలు చేశారు.

శ్రీ గౌతు లచ్చన్న మాట్లాడుతూ, ప్రశాంతంగా వుంటూ ప్రజాకార్యకర్తలు నైతికతతుండా వుండవలసిందిగా సభికులకు విజ్ఞప్తి చేశారు.

### రాజధానిలో మార్చి నాలుగవ తేదీన సుబ్బులక్ష్మి గానకచ్చేరీ

హైదరాబాద్, ఫిబ్రవరి 17—మార్చి నాలుగవ తేదీ సాయంత్రం ఆరు గంటలకు రవీంద్ర భారతిలో దక్షిణాది ప్రఖ్యాత గాయకి శ్రీమతి ఎమ్.ఎస్ సుబ్బులక్ష్మి గానకచ్చేరి జరుగుతుంది.

సౌత్ సెంట్రల్ రైల్వే మహిళా మండలి వారు ఈ కార్యక్రమాన్ని రైల్వే ఉద్యోగుల కుటుంబాల సంక్షేమ నిధి సహాయార్థం ఏర్పాటు చేశారు.

★ ఆంధ్రప్రదేశ్ అవసరాలను గుర్తించే వ్యక్తి

★ ఆంధ్రప్రదేశ్ ప్రజలకు తగిన ప్రతినిధిగా వ్యవహరించే వ్యక్తి

★ వంశ పారంపర్యా వస్తున్న రాజకీయ చైతన్యంనుంచి అనుభవం పొందిన వ్యక్తి

★ నిస్వార్థంగాను, నిష్కళంకగాను, క్రమశిక్షణతోను పార్లమెంటులో మీ వాణిని ప్రతిధ్వనింపచేసే వ్యక్తి

# యార్లగడ్డ అంకినీడు ప్రసాద్

మచిలీపట్నం పార్లమెంటరీ నియోజకవర్గంనుంచి కాంగ్రెసు అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు

ఆయనకు ఓటు చేయడం ప్రజాస్వామ్యానికి ఓటు చేయడమే

గుర్తు: కాడి, జోడెద్దులు


Printed and published by K. L. N. Prasad at Andhra Printers Ltd. Vijayawada • Editor: NarlaVenkateswaraRao